నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
వైఎస్ఆర్ కడప
బుధవారం 04 జూన్ 2025
పేజీలు - 09





## వన్ ఫ్యామిలీ - వన్ ఎంటర్ ప్రైనర్‌గా
# ప్రోత్సహించండి

రూ.22937 కోట్ల మేర రుణాలు మంజూరు

డీసీసీ, డిఎల్ఆర్సి బ్యాంకర్ల సమావేశంలో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

2024-25 సంలో జిల్లా క్రెడిట్ ప్లాన్ లక్ష్యం రూ.17940 కోట్లకు గాను..

రూ.22937 కోట్ల మేర రుణాలు మంజూరుతో 127 శాతం ఆర్థిక ప్రగతి

2025-26 ఆర్థిక సం. జిల్లా క్రెడిట్ ప్లాన్ రూ.21739 కోట్లు లక్ష్యం

2025-26 ఆర్థిక సం. ఖరీఫ్,రబి పంట రుణాల లక్ష్యం రూ.8798కోట్లు, మొత్తం

వ్యవసాయ రుణాల లక్ష్యం 13286కోట్లు, ఎం.ఎస్.ఎం ఈ రుణాల లక్ష్యం రూ.4707 కోట్లు

విద్యా రుణాలు పెంచేందుకు స్పెషల్ డ్రైవ్స్ నిర్వహించండి




కడప ప్రతినిధి - మేజర్ న్యూస్:

వన్ ఫ్యామిలీ - వన్ ఎంటర్ ప్రైనర్ గా అభివృద్ధి చెందేందుకు అవసరమైన పెట్టుబడుల కోసం స్వయం సహాయక సంఘాలకు ఋణ సహకారం అందించాలని.. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి బ్యాంకు అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధ్యక్షతన డిస్ట్రిక్ట్ కన్సల్టేటివ్ కమిటీ, డిస్ట్రిక్ట్ లెవెల్ రివ్యూ కమిటీ బ్యాంకర్స్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో.. జిల్లాలోని అన్ని బ్యాంకులకు నిర్దేశించిన పలురకాల ఋణ లక్ష్యాలు, సాధించిన ప్రగతిని ఆయా బ్యాంకుల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బ్యాంకర్లు సమర్థవంతంగా పని చేస్తేనే.. ఆర్థిక వ్యవస్థ మరింత దృఢంగా ఉంటుందన్నారు. ముఖ్యంగా జిల్లాలో డీఆర్డీఏ, మెప్మా పరిధిలోని అన్ని స్వయం సహాయక సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేసి.. జిల్లా ఆర్థిక అభివృద్ధిలో మహిళా సంఘాలను భాగస్వామ్యం చేయాలన్నారు. ప్రధానంగా స్వయం సహాయక సంఘాలలో ఒక సభ్యురాలుకైనా శిశు, కిషోర్ యోజన పథకాల ప్రయోజనాలను చేకూర్చే విధంగా లక్ష్యాలను నిర్దేశించుకుని పని చేయాలన్నారు.జిల్లాలో పేదరిక నిర్మూలన, మహిళా అభివృద్ధి, సాధికారిత. పొదుపు సంఘాల బలోపేతంలోనే సాధ్యం అవుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్వర్ణ ఆంధ్రప్రదేశ్ -2047 దిశగా వైఎస్ఆర్ జిల్లాను కూడా ముందుకు నడిపించాలన్నారు. అందుకుగాను.. "వైఎస్ఆర్ జిల్లా విజన్ యాక్షన్ ప్లాన్ 2024-29" ప్రకారం జిల్లాను ఆర్థికంగా అభివృద్ధి పథంలో ...మిగతా 2పేజీలో



# నిస్తేజం వీడి..
## పోరుబాటపడుతున్న వైసీపీ

ఓటమి జ్ఞాపకాలు వీడి బయటకొస్తున్న వైసీపీ

క్రమంగా రోడ్డెక్కుతున్న నేతలు

క్యాడర్‌లో కొత్త ఉత్సాహం

ప్రభుత్వ విధానాలపై పోరుబాటకు సన్నద్ధం

ఏడాది వైఫల్యాలను ఎండగట్టాలని నిర్ణయం

నేడు వెన్నుపోటు దినం పేరుతో ఆందోళన

వైసీపీ రాష్ట్రంలో అధికారం కోల్పోయాక ఆపార్టీలో నిస్తేజం అలుముకుంది. ఆపార్టీ కీలక నేతలపై కేసులు, అరెస్టులతో పూర్తిగా ఢీలా పడింది. ఉనికే కష్టంగా మారింది. అయితే అధినేత వైయస్.జగన్ మాత్రం క్యాడర్‌లో ఉత్తేజం నింపేందుకు ప్రయత్నిస్తూనే ఉన్నారు. అవసరమైన సందర్భాల్లో జిల్లా పర్యటనలు చేస్తూ, అధికార కూటమి వల్ల ఇబ్బందులు పడుతున్న కార్యకర్తలను, బాధితులను నేరుగా పరామర్శిస్తూనే వస్తున్నారు. ఈ క్రమంలో ఈఏడాది జనవరి సంక్రాంతి తరువాత జిల్లాల పర్యటన చేస్తానని జగన్ ప్రకటించారు. కానీ రాష్ట్రంలో పరిస్థితులు అనుకూలించని కారణంగా జిల్లాల పర్యటన వాయిదా పడిందని ఆపార్టీ నేతలు చెబుతున్నారు. త్వరలోనే పర్యటన షెడ్యూలు ప్రకటిస్తారని చెబుతున్నారు. అయితే ఓటమి తరువాత నిస్తేజంలో ఉన్న క్యాడర్‌లో అధినేత వైయస్.జగన్ మిగతా 2పేజీలో



కడప బ్యూరో - మేజర్‌న్యూస్

ఓటమి గుణపాఠం నుంచి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు ఇప్పుడిప్పుడే బయటపడుతున్నారు. అధినేత వైయస్.జగన్‌మోహన్ రెడ్డి మొదలు సాధారణ కార్యకర్తల వరకు మౌనం వీడి రోడ్డెక్కుతున్నారు. కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టేందుకు ఆందోళన బాటపడుతున్నారు. దీంతో పార్టీ క్యాడర్‌లో కొత్త ఉత్సాహం కనిపిస్తోంది. వైసీపీ అధిష్టానం పిలుపు మేరకు ఈనెల 4న రాష్ట్ర వ్యాప్తంగా వెన్నుపోటు దినం పేరుతో వైసీపీ పోరుబాట పట్టింది. అన్ని నియోజక వర్గాల్లో ఆందోళనలను విజయవంతం చేయాలని ఆ పార్టీ నిర్ణయించింది. అందులో భాగంగా కడప జిల్లా నేతలు సన్నద్ధమయ్యారు. జిల్లా కేంద్రమైన కడపతో పాటు కీలకమైన ప్రొద్దుటూరు వంటి ప్రాంతాల్లో భారీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.


## ఒకే షిఫ్టులో ....
# 'నీట్ పీజీ' నిర్వహణ
### 15న జరగాల్సిన పరీక్ష వాయిదా

కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ : కోర్టు ఆదేశాల మేరకు నీట్ పీజీ పరీక్షను ఈ ఏడాది ఒకే షిఫ్టులో నిర్వహించనున్నారు. ఈ మేరకు నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఇన్ మెడికల్ సైన్సెస్ సోమవారం ఒక ప్రకటన విడుదల చేసింది. ఈ క్రమంలో ఈ నెల 15న జరగాల్సిన నీట్ పీజీ సైతం వాయిదా పడింది. ఒకే షిఫ్టులో ప్రవేశ పరీక్ష నిర్వహించే క్రమంలో అదనపు కేంద్రాలు, వనరులు అవసరం అవుతాయని వాటి ఏర్పాట్ల కోసం పీజీ ప్రవేశ పరీక్ష వాయిదా వేస్తున్నామని, పరీక్ష కొత్త తేదీని త్వరలో ప్రకటిస్తామని ఎన్బీఈ వెల్లడించింది.

# వయోవృద్ధులకు ఇంటి వద్దకే రేషన్ బియ్యం అందజేత



## అధ్వానంగా జ్యోతి క్షేత్రం రహదారి పట్టించుకోని...
# నాయకులు అధికారులు..!



8లో

## హామీల అమలులో కూటం ప్రభుత్వం విఫలం : ఎం.పి.



6లో

# నిస్తేజం వీడి..

(మొదటి పేజీ తరువాయి)

భారీ మార్పులు చేశారు. జిల్లాలకు అధ్యక్షుల నియామం మొదలు పలువురికి పార్టీ పదవులు కట్టబెట్టారు. అనుబంధ సంఘాలను పూర్తిగా ప్రక్షాళన చేశారు. కష్టపడి పనిచేసే వారికే పార్టీ పదవులు కట్టబెట్టారు. దీంతో క్యాడర్ ఆలోచన విధానంలో మార్పు కనిపించింది. ఉనికి కాపాడుకోవాలనే ఆత్రుత కనిపిస్తోంది. ఇప్పుడిప్పుడే ప్రజల్లోకి వెళ్తున్నారు. ప్రభుత్వ విధానాలను ఎండగడుతున్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటై ఏడాది గడుస్తోంది. దీంతో వైసీపీ పోరుబాట పట్టాలని సంకల్పించింది. ప్రభుత్వ విధానాలను, ఇచ్చిన హామీలను గుర్తు చేస్తూ ప్రజల్లోకి వెళ్ళాలని వైయస్.జగన్ నిర్ణయించారు. అందులో భాగంగా ఈనెల 4న రాష్ట్ర వ్యాప్తంగా వెన్నుపోటు దినం పేరుతో ఆందోళనకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా విజయవంతం చేసేందుకు ఆపార్టీ నేతలు సిద్ధమయ్యారు. ఇందులో భాగంగా కడప జిల్లాలోని అన్ని నియోజక వర్గాల్లో ఆందోళనను నిర్వహించేందుకు వైసీపీ నేతలు రెడీ అయ్యారు. ఇప్పుడిప్పుడే ఓటమి భారం నుంచి బయటకు వచ్చిన నేతల్లో ఉత్సాహం కనిపిస్తోంది. కడప పార్లమెంటు సభ్యుడు వైయస్.అవినాష్ రెడ్డి ప్రస్తుతం కీలకంగా వ్యవహరిస్తున్నారు. పార్టీ కార్యక్రమాలను, క్యాడర్‌కు ఎటువంటి సమస్య తలెత్తినా మొదట అవినాష్‌నే ఆశ్రయిస్తున్నారు. కూటమి నేతలను ఎదుర్కొవడంలో వైసీపీ నేతలను ముందుండి నడిపిస్తున్నారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు రవీంధ్రనాథరెడ్డి కూడా జిల్లా వ్యాప్తంగా పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనాలని సంకల్పించారు. ఇప్పుడిప్పుడే ఆయన తన పరిధిని పెంచుకుంటున్నారు. ఇక ప్రొద్దుటూరు మాజీ ఎమ్మెల్యే, వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ఉత్సాహంగా కనిపిస్తున్నారు. పార్టీ శ్రేణులకు అండగా నిలుస్తూనే ప్రభుత్వ విధానాలపై విరుచుకుపడుతున్నారు. ఎప్పటికప్పుడు మీడియా ద్వారా ఎండగడుతున్నారు. ఇక కడప నియోజక వర్గ వైసీపీ నేతల మధ్య మాత్రం అనైక్యత కనిపిస్తూనే ఉంది. మాజీ డీసీఎం ఎస్.బి.అంజాద్‌బాషా, మేయర్ సురేష్‌బాబులు కలిసే కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. కార్పొరేటర్లు సైతం పార్టీ కార్యక్రమాల్లో కనిపిస్తున్నా గతంలో నామినేటెడ్ పదవులు పొంది దర్జాను అనుభవించిన కొందరు నేతలు మాత్రం అడ్రస్ లేకుండాపోయారు. కూటమి నేతలతో కలిసి తిరుగుతూ వారి వ్యక్తగత పనులు చక్కదిద్దుకోవడంలో వారు బిజీగా ఉన్నట్లు తెలుస్తోంది. ఇక జమ్మలమడుగు నుంచి ఎమ్మెల్సీ పి.రామసుబ్బారెడ్డి పార్టీ అనుబంధ కార్యక్రమాల్లో, సమావేశాల్లో పాల్గొంటున్నారు. మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి పెద్దగా కనిపించడం లేదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. వైయస్.జగన్ తరువాత జిల్లా నుంచి ఎన్నికైన ఏకైక వైసీపీ ఎమ్మెల్యే డాక్టర్ దాసరి సుధా సైతం ఉత్సాహంగా కనిపిస్తున్నారు. పార్టీ కార్యక్రమాలతో పాటు కీలకమైన జడ్పీ వంటి సమావేశాల్లో పాల్గొంటూ క్యాడర్‌లో ఉత్సాహాన్ని నింపుతున్నారు. మైదుకూరు నుంచి మాజీ ఎమ్మెల్యే రఘురామిరెడ్డి తన వంతు పాత్ర పోషిస్తూ పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటూ వస్తున్నారు. ఇక కమలాపురంలో పార్టీ ఇంఛార్జి, జడ్పీటీసీ నరేన్ రామాంజులరెడ్డి కాస్త దూకుడు పెంచాల్సి ఉంది. ఇక్కడి నుంచి వైసీపీ వాయిస్ పెద్దగా వినిపించడం లేదనేది కార్యకర్తల అభిప్రాయం. ఇక ఎమ్మెల్సీలు డీసీ గోవిందరెడ్డి, రామచంద్రారెడ్డి, బీసీ నేత, ఎమ్మెల్సీ రమేష్‌యాదవ్ వంటి నేతలు సైతం పార్టీ కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొంటున్నారు. ఇక జడ్పీ చైర్మన్ ఎం.రామగోవిందరెడ్డి, వైయస్ చైర్మన్ పి.బాలయ్య యాదవ్‌లు జడ్పీటీసీలకు నిత్యం అందుబాటులో ఉంటూ తద్వారా పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నారు. ఇలా ఇప్పుడిప్పుడే వైసీపీ నేతలు నిస్తేజం వీడుతున్నారు. ఉనికి చాటుకుంటూనే ప్రభుత్వ విధానాలపై పోరాడాలని నిర్ణయించుకున్నారు. క్రమంగా రోడ్డెక్కుతున్నారు. దీంతో రానున్న రోజుల్లో రాజకీయాలు రంజుగా మారే అవకాశం.


## నారెపల్లి గ్రామం లో మేలు కొలుపు కార్యక్రమం నిర్వహించిన పోలీస్ సిబ్బంది



**వేముల, మేజర్‌న్యూస్:** వేముల మండలంలోని స్థానిక నారెపల్లి గ్రామంలో మంగళ వారం రాత్రి ఆర్ కే వ్యాలీ సి ఐ ఉలసయ్య, వేముల పోలీస్ స్టేషన్ ఎస్ఐ పి. ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో మేలు కొలుపు కార్యక్రమంను నిర్వహించారు. ఈ మేలుకొలుపు కార్యక్రమంను వేముల మండలం, నారెపల్లి గ్రామం నందు నిర్వహించడం జరిగినది. నారెపల్లి గ్రామం నందు పోలీస్ వారి కలాజాగృతి కార్యక్రమం ద్వారా చేపట్టారు. కడప జిల్లా ఎస్ పి ఆదేశాల మేరకు పులివెందుల డీఎస్‌పి ఆధ్వర్యంలో ఆర్కే వ్యాలీ సి ఐ ఉలసయ్య, వేముల పోలీస్ స్టేషన్ ఎస్ఐ పి. ప్రవీణ్ కుమార్ ఈ కార్యక్రమంను చేపట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ వేముల మండలం, నారెపల్లి గ్రామం నందు ఫ్యాక్షన్ నిర్మూలన, సైబర్ క్రైమ్ గురించి, డిజిటల్ అరెస్ట్ గురించి వారికి అవగాహన కల్పించారు. సామాజిక మాధ్యమాల నేరాల గురించి, ఆన్లైన్ బెట్టింగ్ యాప్ గురించి ప్రజలకు అవగాహన కొరకు ఈ మేలు కొలుపు కార్యక్రమం చేపట్టడం జరిగింది అని వారు తెలిపారు. ఈ కార్యక్రమం లో వేముల పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# జనాభా నిర్వహణ విధానం పోస్టర్ విడుదల

### జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి




**కడప, మేజర్‌న్యూస్ :** జనాభా నిర్వహణ విధానం ప్రతి కుటుంబం ముఖ్యం – మీ అభిప్రాయం మార్గదర్శకం అనే పోస్టర్ను జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి మంగళవారం క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలో వేగంగా మారుతున్న జనాభా మార్పులను దృష్టిలో ఉంచుకుని, ప్రత్యేకమైన జనాభా నిర్వహణ విధానాన్ని రూపొందించాలనే ఆలోచన, సామాజిక నిర్మాణంలో చోటుచేసుకుంటున్న మార్పులు తగ్గుతున్నా కుటుంబ పరిమాణం, వృద్ధుల సంఖ్య పెరుగుదల, పిల్లల జనాభా తగ్గుదల, మరియు పని వయస్సు గల ప్రజల జీవనశైలిలో మార్పులు వల్ల ప్రజల అవసరాలు, ఆశయాలు మారుతున్నాయని సూచిస్తున్నాయని అన్నారు. ఈ నేపథ్యంలో, ప్రజల అవసరాలకు ప్రతిస్పందించే విధంగా వ్యూహాలు మరియు విధానాలను అభివృద్ధి చేయడం అత్యంత అవసరం, ప్రభుత్వం చేపట్టిన సమగ్ర అభివృద్ధి నమూనాలో భాగంగా, ఈ సర్వే రాష్ట్ర జనాభా సమతుల్యతపై ప్రజల అభిరుచులు, అవసరాలు అభిప్రాయాలను తెలుసుకోవడం లక్ష్యంగా పెట్టుకుందని అన్నారు. మీరు మీ అభిప్రాయాలను క్యూఆర్ కోడ్ ద్వార పంచుకోవచ్చునని ఇవి ప్రభుత్వానికి కుటుంబాలకు అవసరమైన మద్దతు, ఆరోగ్య సేవల మెరుగుదల అవసరం, మరియు పిల్లలు, మహిళలు, వృద్ధులు వంటి వర్గాలకు మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించేందుకు అవసరమైన సామాజిక మౌలిక సదుపాయాల అభివృద్ధి విషయంలో అవగాహన కలిగించడంలో సహాయపడతాయని, అదే విధంగా, ఈ సర్వే యువత తమ భవిష్యత్తును ప్రణాళికాబద్ధంగా నిర్మించుకునేందుకు ప్రోత్సాహం ఇవ్వడమే కాకుండా, ఉద్యోగస్తులు తమ పని మరియు కుటుంబ జీవితం మధ్య సమతుల్యత సాధించేందుకు అవసరమైన మద్దతును అందించడంలో కూడా దోహద పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీవో హజ్రతయ్య పాల్గొన్నారు.

# అంజుమన్ కమిటీ ఎన్నికలు చట్టబద్ధంగా జరగలేదు- మున్సిపల్ వైస్ ఛైర్మన్ ఖాజామోహిద్దీన్



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** ప్రొద్దుటూరు అంజుమన్ అహలే ఇస్లాం కమిటీకి సంబంధించిన ఎన్నికలు చట్టబద్ధంగా జరగలేదని మున్సిపల్ వైస్ ఛైర్మన్ సి.ఎస్. ఖాజామోహిద్దీన్ అన్నారు. సోమవారం ఆయన ఈ విషయమై విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ అంజుమన్ కమిటీ ఎన్నికకు సంబంధించి ప్రతి మసీదు నుంచి ఇద్దరు సభ్యులను ఎన్నుకుని, కమిటీ అధక్ష్య కార్యదర్శులను ఎన్నుకుంటామని తెలిపారని, ఈ క్రమంలో ముందుగానే అంజుమన్ కమిటీ కోసం సభ్యత్వ నమోదు చేసి, ఆ మసీదులో ఇద్దరిని ఎన్నుకునే క్రమంలో పోటీ ఉంటే సర్ఫర్స్ కూర్చోబెట్టి మాట్లాడి ఎన్నిక జరువుతారన్నారు. కానీ ఇక్కడ అలాంటి ప్రొసీజర్ జరగలేదన్నారు. అంజుమన్ కమిటీ ఎన్నిక కోసం ప్రస్తుత అధ్యక్షులు ముక్తియార్ ఇంటి వద్దే నిర్ణయించారన్నారు. ఇస్లాంపురం మసీదు విషయం పై నేను ఆందోళన చేసిన సందర్భంలో మత పెద్దలు, సర్ఫర్స్, ఇతర సభ్యులు తనతో చర్చించి శాంతింప చేశారన్నారు. నిజాయితీగా ఇస్లాం పురం మసీదు లో ఎన్నిక జరిపితే గెలవడని ఇలా ఇక పక్షంగా ఎన్నికల జరిపారన్నారు. అంజుమన్ కమిటీ బైలా మేరకు. సర్ఫర్స్ గా ఉన్న వ్యక్తి సభ్యుడిగా, అధ్యక్షుడిగా ఎన్నిక కావడానికి వీలు లేదన్నారు. మరి ముక్తియార్ సర్ఫరజ్ రాజీనామా చేసి వేస్తే ఎలా అధ్యక్షుడిగా ఎన్నుకుంటారన్నారు బోర్డు ఆస్తి 77 సెంట్లు ఎవరి సొమ్ము అవి విక్రయించారన్నారు. ఈ వ్యవహారంలో కేసు కోర్టులో ఉంటే క్యాష్ పిటీషన్ వేసి కొట్టి వేసుకున్నారన్నారు. మళ్ళీ ఇదే కేసు రీ ఓపెన్ చేస్తా కోర్టు తలుపులు ఆశ్రయిస్తామన్నారు. ముస్లింలు కలిసి మెలిసి ఉండాలని ముక్తియార్ చెబుతున్నా వాస్తవంగా అమలు చేయడం లేదన్నారు. చాలా మసీదుల పరిధిలో ఎంతో మంది మైనార్టీలు కౌన్సిలర్ గా ఉన్నా వారితో అంజుమన్ బలోపేతానికి కృషి చేస్తామని ఎప్పుడైనా ప్రయత్నం చేశారా అని ప్రశ్నించారు. గతంలో దర్గా ఆదాయంలో 50 లక్షలు దుర్వినియోగం చేశారని పిర్యాదు చేస్తే దానిపై కోర్టు స్టే కోసం దర్గా సొమ్ము 11 లక్షలు ఎలా ఖర్చు చేస్తారని ప్రశ్నించారు. ఇస్లాంపురం మసీదులో ఇప్పుడు ఎన్నికలకు ఎన్నికలకు సిద్ధమా అని సవాలు విసిరారు. ఎన్నిక సందర్భంలో బయట వ్యక్తులు ఎవరూ ఉండకూడదని బైలా లో పేర్కొన్నా, ఎందుకు బయట వ్యక్తులతో ఎన్నిక జరిపారని ప్రశ్నించారు. ఈ విషయంలో ఇక్కడ సమాధానం చెప్పక పోయినా అల్లా కు సమాధానం చెప్పాల్సి ఉంటుందన్నారు. ఈ సమావేశంలో గైబుసా, పారుక్ తదితరులు పాల్గొన్నారు.

# వన్ ఫ్యామిలీ - వన్ ఎంటర్ ప్రైనర్‌గా ప్రోత్సహించండి

(మొదటి పేజీ తరువాయి)

నడిపించాలన్నారు. అన్ని రంగాల అభివృద్ధికి అపారమైన వనరులు ఉన్న ఆకాంక్ష జిల్లాను రాష్ట్ర, దేశ అభివృద్ధితో పాటు.. గ్లోబల్ ఎకానమీలో కీలక స్థానంలో నిలపాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు. డిఆర్డీఏ, మెప్మా శాఖల అధికారులు స్వయం సహాయక సంఘాల్లో ఆసక్తిని, బిజినెస్ స్కిల్స్ ను అభివృద్ధి చేయాలన్నారు. అందుకోసం బ్యాంకర్లు పొదుపు సంఘాల మహిళలకు రుణాలు అందించి.. ఆర్థిక చేయుతనిచ్చి.. జిల్లాను ఆకాంక్ష జిల్లా లక్ష్య సాధనలో బ్యాంకర్లు భాగస్వామ్యం కావాలన్నారు. వ్యవసాయ సాగుబడిని పెంచే అన్ని రకాల అధునాతన పద్ధతులకు అవరసమైన సాంకేతిక మౌలిక సదుపాయలను సమకూర్చుకునేందుకు రైతులకు అవసరమైన రుణాలను అందించేలా బ్యాంకర్లు ప్రోత్సహించాలన్నారు. అలాగే జిల్లాను హార్టికల్చర్ హబ్ గా మార్చేందుకు ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి చేసేందుకు బ్యాంకర్లు సహకరించాలన్నారు. భవిష్య తరాలకు ప్రకృతి వ్యవసాయం యొక్క అవసరం, ఆవశ్యకత ఎంతో ఉందన్నారు. ప్రకృతి వ్యవసాయ సాగుబడి, అందులో లాభా లపై గ్రామీణ ప్రాంత ప్రజలకు విస్తృత స్థాయి అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అంతేకాకుండా కడప సమృద్ధి కార్యక్రమంలో భాగంగా.. జిల్లాలోని ప్రతి మండలం నుండి చురుకుగా ఉన్న స్వయం సహాయక గ్రూపులను, రైతులను గుర్తించి.. వారిని ఈ కామర్స్ బిజినెస్ లోకి అడుగులు వేసేందుకు ప్రోత్సహించాలన్నారు. స్వయం సహాయక సంఘాల మహిళను గ్లోబల్ బిజినెస్ ఉమెన్స్ గా ప్రోత్సహించాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేద ప్రజల కోసం అనేక రకాల సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని.. అందుకు సంబంధించి అన్ని రకాల బ్యాంకు శాఖలు ఆయా పట్టణ, గ్రామీణ పరిధిలో రుణ పథకాలకు అర్హత పొందిన లబ్దిదారులకు పెండింగ్ లేకుండా రుణాలు అందించాలని బ్యాంకు అధికారులను ఆదేశించారు. అర్హులైన యువ పారిశ్రామిక వేత్తలు, ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు లబ్ది చేకూర్చేలా రుణ సదుపాయాలు కల్పించాలన్నారు. అలాగే.. బడుగు బలహీన వర్గాల వారిని ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన "స్టాండప్ ఇండియా", ముద్ర, గ్రామీణ ఖాదీబోర్డు, పీఎం స్వానిధి, పీఎం విశ్వకర్మ యోజ న వంటి ప్రభుత్వ పథకాలతో పాటు.. పంట రుణాలు, విద్యా రుణాలను లక్ష్యం మేరకు పూర్తి చేయాలన్నారు. విద్యా రుణాలను పెంచేందుకు బ్యాంకులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలన్నారు. ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వాలు అమలు చేస్తున్న అన్ని రకాల సంక్షేమ పథకాలపై.. ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ బ్యాంకు అధికారులకు సూచించారు.

**రుణాల ప్రగతి నివేదిక..**

కార్యక్రమంలో ముందుగా.. జిల్లా లీడ్ బ్యాంకు చీఫ్ మేనేజర్ జనార్దనం... డిసిసి, డిఎల్ఆర్సి సమావేశం కు సంబంధించిన అజెండా, వివరాలను, పలు శాఖల ద్వారా ప్రభుత్వం అందజేస్తున్న రుణాల ప్రగతిని ఆయా శాఖల అధికారులు కలెక్టర్ కి వివరించారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను 2024 మార్చి 31వ తేదీ నాటికి జిల్లా క్రెడిట్ ప్లాన్ లక్ష్యం రూ.17940 కోట్లకు గాను.. రూ.22937 కోట్ల మేర రుణాలు మంజూరు చేసి 127% ఆర్థిక ప్రగతిని సాధించడం జరిగిందన్నారు. 2025-26 ఆర్థిక సం. లో ఖరీఫ్,రబీ పంట రుణాల లక్ష్యం రూ 8798 కోట్లు కాగా, వ్యవసాయ రుణాలు, వ్యవసాయ మౌలిక వసతుల కల్పన కోసం రూ 13286 కోట్ల రుణాలు లక్ష్యమని తెలిపారు. అలాగే ఎం ఎస్ ఎంఈ మైక్రో స్మాల్ మీడియం పరిశ్రమల అభివృద్ధి కోసం రూ 4707 కోట్లు రుణాలు లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. ప్రయారిటీ సెక్టార్ కింద రూ 17603 కోట్లు లక్ష్యంగా నిర్దేశించుకోగా,నాన్ ప్రయారిటీ సెక్టార్ కింద రూ 4136 కోట్లు నిర్దేశించుకున్నట్లు తెలిపారు. మొత్తం జిల్లాలో 2025-26 ఆర్థిక సం. గాను జిల్లా క్రెడిట్ ప్లాన్ రూ 21739 కోట్లు లక్ష్యంగా నిర్దేశించుకున్నట్లు తెలిపారు. అనంతరం 2025-26 జిల్లా క్రెడిట్ ప్లాన్ పుస్తకాన్ని బ్యాంక్ అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో నాబార్డ్ ఏజిఎం విజయ విహారి, రీజర్వ్ బ్యాంక్ ఎల్డిఓ రాజేష్ కుమార్, కెనరా బ్యాంకు ఏజిఎం అరుణ జ్యోతి, ఎస్బిఐ ఎజిఎం కృష్ణ కిషోర్, యూబీఐ ఎజిఎం లక్ష్మీ తులసి, ఏపీజిబి ఎజిఎం శ్రీనివాస ప్రసాద్, కెడిసిసి సీఈఓ రాజమ్మ, డిఆర్డీఏ ఇంచార్జి పిడి,ఎస్సీ కార్పోరేషన్ ఈడీ రాజ్యలక్ష్మి,, మెప్మా పిడీ కిరణ్ కుమార్,మైనారిటీ కార్పోరేషన్ ఈడీ డా. వి.బ్రహ్మయ్య, వ్యవసాయ శాఖ జేడి నాగేశ్వరరావు, జిల్లా ఉద్యాన అధికారిణి సుభాషిణి, పరిశ్రమల శాఖ జీఎం చంద్ బాషా, డిఐఎ జిల్లా కోఆర్డినేటర్ ఎస్వి రమణ, వివిధ బ్యాంకుల జిల్లా మేనేజర్లు, ఆర్.ఎం.లు, సిక్కి కో.ఆర్డినేటర్లు, వివిధ బ్యాంకుల ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ కవర్లను వినియోగాన్ని, కవర్లలో వ్యర్థాలు వేయడం మానుకోవాలి

## త్రీటౌన్ ఏఎస్ఐ సుబ్బన్న, కానిస్టేబుల్ భాస్కర్



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** ప్లాస్టిక్ కవర్లను వినియోగాన్ని, కవర్లలో వ్యర్థాలు వేయడం మానుకోవాలని త్రీటౌన్ ఏఎస్ఐ సుబ్బన్న, కానిస్టేబుల్ భాస్కర్ ప్రజలకు సూచించారు. మంగళవారం గోమాతల సేవా కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ సుబ్బన్న మాట్లాడుతూ ప్లాస్టిక్ కవర్లను వినియోగాన్ని మానివేయాలని కవర్లలో వేసిన వ్యక్త పదార్థాలు గోమాతలు తిని అనారోగ్య పాలవుతున్నాయని అవి ప్రసవ సమయంలో బిడ్డను కనలేక అనేక గోమాతలు మరణిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే ప్రతి ఒక్కరూ గోమాతకు ఒక పది రూపాయలు ఆకుకూర కట్టలు కూరగాయలు తినిపించడం వల్ల దిబ్బలలో వ్యర్థ పదార్థాలు తినాల్సిన అవసరం లేదని అన్నారు గోవును రక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. పర్యావరణాన్ని కాపాడడం కూడా ప్రతి ఒక్కరు బాధ్యత అని తెలిపారు ఈ కార్యక్రమంలో గో ప్రేమికులు భూమిరెడ్డి భాస్కర్ రెడ్డి, శివ కుమార్ యాదవ్, కేరోజి యాదవ్, వంకధార నరేంద్ర రావు, మోరగుడి అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఏపీలో ఇంటర్ పూర్తయిన విద్యార్థులకు అలెర్ట్

**కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఏపీలోని అన్ని బోర్డుల ఇంటర్, 10ం2 విద్యార్థులు వెబ్సైట్లోని డిక్లరేషన్ ఫామ్లో నమోదు చేసిన మార్కులను చెక్ చేసుకోవాలని ఏపీ ఈ ఏపీ సిఈటి అధికారులు సూచించారు. మార్కుల సవరణకు ఈ నెల 5 వరకు అవకాశం ఉందన్నారు. ఇంటర్ మార్కులకు ఈ ఏపిసిఈటిలో 25% వెయిటేజీ ఉంటుందని తెలిపారు. ఏపీటిజి స్టూడెంట్ల మార్కులను తామే వెబ్సైట్లో పొందుపరిచామన్నారు. సీబీఎస్ఈ, ఐసిఎస్‌సిఏపీఓ ఎస్ఎస్ఎన్ఐఓఎస్ బోర్డుల విద్యార్థులు వెబ్సైట్లో నమోదు చేసుకున్నారన్నారు.


# 8వ తరగతి విద్యార్థినులకు ఉచిత విద్య

## రెడ్డి సేవా సమితి కొండారెడ్డి




**కడప టౌన్, మేజర్‌న్యూస్:** ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాలలో రెడ్డి సామాజిక వర్గానికి చెందిన ప్రతిభావంతులైన పేద విద్యార్థినులు ప్రభుత్వ పాఠశాలలో ఏడవ తరగతి ముగించుకుని ఎనిమిదవ తరగతిలో ప్రవేశించే వారికి ఉచిత విద్యను అందిస్తున్నట్టు కడప రెడ్డి సేవా సమితి ప్రధాన కార్యదర్శి లెక్కల కొండారెడ్డి తెలియజేశారు. మంగళవారం కడప స్థానిక రెడ్డి సేవా సమితి కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ రెడ్డి సేవా సమితి కార్యవర్గం ఆలోచనల మేరకు ప్రతిభావంతులైన విద్యార్థినులకు రెడ్డి సేవా సమితి హాస్టల్ లో వసతి కల్పించి, పాఠశాలలో చేర్పించి వారి పై చదువులకు సహకారం అందించవలన్న సదుద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నామని, అర్హత కలిగిన రెడ్డి సామాజిక పేద విద్యార్థినులు ఎనిమిదవ తరగతిలో ప్రవేశం కొరకు 2025 జూన్ 15వ తేదీ లోపల కడప నగరం రాజీవ్ మార్గ్ రెడ్డి సేవా సమితి కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించవలసిందిగా ఆయన కోరారు. వాటిని పరిశీలించి ఏడవ తరగతి సిలబస్ ప్రకారం వారికి పరీక్షలు నిర్వహించి, అందులో వారి ప్రతిభతో పాటు నడవడికను కూడా పరిశీలించి ఎంపిక చేసి వారి చదువులు పూర్తయ్యే వరకు రెడ్డి సేవా సమితి బాధ్యతలు తీసుకుంటుందని, ఇలా ప్రతి సంవత్సరం నలుగురు పేద విద్యార్థినులను ఎంపిక చేసి వారి విద్యాభివృద్ధికి కృషి చేస్తామని, పూర్తి వివరాలకు 9440523484,944065128 ఫోన్ నెంబర్లను సంప్రదించాలన్నారు. ఈ కార్య క్రమంలో రెడ్డి సేవా సమితి అధ్యక్షులు డాక్టర్ కుప్పిరెడ్డి నాగిరెడ్డి, వైయస్సార్ కడప జిల్లా రెడ్డి జనసంఘ అధ్యక్షులు మద్దిక సుబ్బిరెడ్డి,రెడ్డి సేవా సమితి కార్యవర్గ సభ్యులు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి పాల్గొన్నారు.

# గ్రామాల్లో ఆశావర్కర్ల సేవలు కీలకం- మండల వైద్య అధికారిణి డాక్టర్ అయేషా సుల్తానా




ఖాజీపేట, మేజర్‌న్యూస్ : ఖాజీపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రలో మంగళవారం నాడు డాక్టర్ ఎస్. ముబీన్, మరియు డాక్టర్ ఎస్. అయేషా సుల్తానా మెడికల్ ఆఫీసర్ ఆధ్వర్యంలో ఆశా వర్కర్లతో సమావేశము నిర్వహించారు. ఆశా కార్యకర్తలు ఆరోగ్య సిబ్బంది ఆరోగ్య విస్తరణ అధికారి సూపర్ విసర్స్ మొదలగు వారు పాల్గొన్న ఈ సమావేశంలో అధికారులు పలు సూచనలు చేశారు. సమావేశంలో డాక్టర్ ముబీన్ మాట్లాడుతూ ప్రతినెల మొదటి మంగళవారం నందు అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ముందు ఆశ వర్కర్లతో జరుగుతున్న సమావేశంలో ఆశ వర్కర్ల యొక్క ప్రాముఖ్యతనీ వివరిస్తూ మాతృ శిశు సంరక్షణ సీజనల్ వ్యాధుల పైన అసంక్రమణ మరియు సంక్రమణ వ్యాధుల పైన ఆల్ జాతీయ కార్యక్రమం పైన రివ్యూ చేసి అర్హులైన దంపతులు మరియు గర్భిణీ స్త్రీలను చిన్నపిల్లలకు రిజిస్ట్రేషన్ ప్రాముఖ్యతను గురించి తెలియచేశారు, ప్రతి గర్భిణీ స్త్రీలను రీప్రొడక్ట్ అండ్ చైల్డ్ హెల్త్ రిజిస్టర్ నందు ఆన్లైన్ చేసి వారికి కావలసిన సర్వీసెస్ అందజేసి ఆన్లైన్ నందు అప్డేట్ చేయవలసిన ఆవశ్యకత ఎంతమైనదని పేర్కొన్నారు. సమావేశంలో ఆరోగ్య విస్తరణ అధికారి. బి. నాగభూషణం మాట్లాడుతూ జూన్ ఒకటో తారీకు నుంచి 30వ తారీఖు వరకు మలేరియా మాసోత్సము జరుపబడును కావున ప్రతి ఆశా కార్యకర్తల ఆరోగ్య సిబ్బంది మీకు కేటాయించిన గ్రామంలో పరిసరాల పరిశుభ్రతను పరిశీలించి లార్వా నిలువమైనటువంటి మురికిగుంటలను ఇంట్లో ఉన్నటువంటి పాత టైర్లను కొబ్బరి బోండాలను మరియు తొట్లను గమనించి ప్రతి వారము ఫ్రైడే డ్రైడే గా నిర్వహించి లార్వా నిలువైనటువంటి గుంటలను గుర్తించి వైక్టర్ హైజిన్ నందు నమోదు చేసి దోమల ద్వారా వచ్చు అంటువ్యాధులైనటువంటి మలేరియా డెంగు చికెన్ గున్యా,మెదడు వాపు వ్యాధి నివారణ చేయడానికి తోడ్పడుతారని పేర్కొన్నారు. ఆశ నోడల్ ఆఫీసర్ ఈ.అరుణ కుమారి మాట్లాడుతూ అన్ని జాతీయ కార్యక్రమాలపైను మాత్ర శిశు సంరక్షణ కార్యక్రమం పైన వ్యాధి నిరోధక టీకాల పైన ప్రజలకు ఏఎన్ఎంసు ఆశా కార్యకర్తలు సిహెచ్ఓల ద్వారా అవగాహన కల్పించి ఆరోగ్య కార్యక్రమంలో ప్రజలను చైతన్య పరుస్తారని పేర్కొన్నారు. సమావేశంలో డాక్టర్ అయేషా సుల్తానా డాక్టర్. ముబీన్ ఆరోగ్య విస్తరణ అధికారి. బి. నాగభూషణం ఆశ నోడల్ ఆఫీసర్, అరుణకుమారి హెల్త్ సూపర్వైజర్ ఏ. శోభన్ బాబు, కృష్ణ ప్రియ, హెల్త్ అసిస్టెంట్, సుబ్బారాయుడు ఏఎన్ఎం ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# 13 నుంచి ఉచిత యోగా శిక్షణ

**కడప టౌన్, మేజర్‌న్యూస్:** ఈనెల 13 వ తేదీ శుక్రవారం నుంచి కడప నగరం బాలాజీ నగర్‌లోని ఎస్వీ ఇంజినీరింగ్ కళాశాలలో ఉచిత యోగా శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు లయన్స్ క్లబ్ ఆఫ్ కడప అన్నమయ్య ప్రెసిడెంట్ అనంతబొట్ల వెంకట సుబ్బయ్య ఒక ప్రకటనలో తెలిపారు. యోగా సాధన ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం లభిస్తుందని తెలిపారు. ప్రతి రోజు ఉదయం 5.30 గంటల నుంచి 7 గంటల వరకు ఈ శిక్షణ ఉంటుందన్నారు. ప్రముఖ యోగా నిపుణులు డాక్టర్ ఆర్. రంగనాథ రెడ్డి శిక్షణ ఇస్తారన్నారు. ఆసక్తి గల వారు క్యాంపు కోఆర్డినేటర్ కె.రాఘవేంద్ర వర్మ 98855 86825 సెల్ నెంబరును సంప్రదించాలని సూచించారు.

# మత్తుపై 'ఈగల్' నిఘా

## డ్రగ్స్ రహిత సమాజమే మన లక్ష్యం



**కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్ :** డ్రగ్స్ రహిత సమాజమే మన లక్ష్యమని..సమష్టి కృషితో డ్రగ్స్ ను పారదోలుదామని జిల్లా ఎస్పీ ఇ.జి అశోక్ కుమార్ పిలుపునిచ్చారు. మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో 'ఈగల్'( ఎలైట్ యాంటి నార్కోటిక్స్ గ్రూప్ ఫర్ లా ఎన్ఫోర్స్మెంట్ ) ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన కల్పించే పోస్టర్లను జిల్లా ఎస్పీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. మత్తు పదార్థాల నివారణకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈగల్ ప్రత్యేక వ్యవస్థ పై ప్రజలకు, యువతకు విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం గంజాయి, ఇతర డ్రగ్స్ ను కట్టడి చేసేందుకు రాష్ట్ర వ్యాప్తంగా ఈగల్ పేరుతో యాంటి డ్రగ్స్ టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రతి జిల్లాలో ఈ టాస్క్ ఫోర్స్ విభాగం ఉంటుందన్నారు. గంజాయి విస్తరించడంతో కీలక పాత్ర పోషించే పెడ్లర్లు, ట్రాన్స్ పోర్టర్లు, వినియోగించే వారిపై ప్రత్యేక దృష్టిపెట్టి నియంత్రించడమే లక్ష్యంగా ఉంటుందన్నారు. ఎక్కడైనా గంజాయి అక్రమ రవాణా, సాగు, విక్రయాలు, వినియోగం, తదితరాల గురించిన సమాచారాన్ని టోల్ ఫ్రీ నెంబర్ 1972 కు తెలియచేయాలని జిల్లా ఎస్పీ ప్రజలకు సూచించారు. సమాచారమిచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఎస్పీ తెలిపారు. యువత తమ వంతు సామాజిక బాధ్యతగా గంజాయి రహిత సమాజ నిర్మాణానికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఈగల్ టాస్క్ ఫోర్స్ నోడల్ ఇంచార్జ్ ఆఫీసర్, ఫ్యాక్షన్ జోన్ ఇన్స్పెక్టర్ ఎస్.ఎం.డి రియాజ్ అహమద్, సైబర్ సెల్ సి.ఐ నాగరాజు, డి.సి.ఆర్.బి ఎస్.ఐ బి.వి క్రిష్నయ్య, తదితరులు పాల్గొన్నారు.

# బక్రీద్ పండుగను ప్రశాంతంగా నిర్వహించుకోండి

## పట్టణ ఇన్స్పెక్టర్ రమణారెడ్డి




**మైదుకూరు, మేజర్‌న్యూస్:** మైదుకూరు పట్టణ పరిధిలో బక్రీ దు పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని పట్టణ సీఐ రమణారెడ్డి తెలిపారు. మైదుకూరు పట్టణ పోలీస్ స్టేషన్ ఆవరణలో మంగళవారం సిఐ కె.రమణా రెడ్డి ఆధ్వర్యంలో బక్రీద్ పండుగను పురస్కరించుకొని వివిధ మత పెద్దలు, యువకుల సమక్షంలో పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ మండలంలోని పల్లెలలోను, టౌన్‌లోను ముస్లిం సోదరులు నిర్వహించుకునె బక్రీద్ పండుగను కులమతాలకు అతీతంగా అందరూ శాంతియుత వాతావరణంలో నిర్వహించుకునేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని అన్నారు. అదేవిధంగా గోవులను వధించరాదని, వాటి సంరక్షణ బాధ్యతలు ప్రతి ఒక్కరు తీసుకోవాలని, వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరికి ఉందని తెలిపారు. బక్రీద్ పండుగ సందర్భంగా గ్రామాలలో మత విద్వేషాలు తావివ్వకుండా శాంతి కమిటీలు ఏర్పాటు చేసుకొని కలిసి మెలిసి అన్నదమ్ములుగా పండుగలు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ ఎస్. సుబ్బారావు పోలీసు సిబ్బంది, వివిధ మతాలకు చెందిన మత పెద్దలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# నీటి గుంటలో పడి.. కాడెద్దులు మృతి

## రూ2 లక్షలు ఆస్తి నష్టం - శోకసముద్రంలో రైతు కుటుంబం



**వీరపునాయునిపల్లి, మేజర్‌న్యూస్ :** ఆ రైతు కుటుంబానికి ఆసరాగా నిలిచిన కాడెద్దులు మృతి చెందడంతో శోకసముద్రంలో మునిగిపోయారు. ఆ వృషభలతో జీవనోపాధిపొందుతూ వస్తున్న రైతుకు తీవ్ర ఆస్తి నష్టం కలిగించింది వీరపునాయుని పల్లె మండలం యలంకూరు గ్రామానికి చెందిన సాంబ శివరెడ్డికి చెందిన కాడెద్దులు బండి మంగళవారం తెల్లవారు జామున ప్రమాదవశాత్తు నీటి గుంటలో పడిపోయా యినీటి గుంటల పడిన ఎద్దుల బండి బురదలో ఇరుక్కుపోవడంత ఎద్దు లు అక్కడికి అక్కడే ఊపిరి ఆడక మరణించాయి. రూ. 2 లక్షలు ఆస్తి నష్టం సంభవించినట్లు రైతు పేర్కొన్నారు కాడెద్దులతో వ్యవసాయ పనులు చేసుకుంటూ ఆ వచ్చిన డబ్బులతో కుటుంబాన్ని పోషించుకుంటూ వస్తు న్న రైతుకు తీవ్ర నష్టాన్ని కలిగించింది ప్రభుత్వ పరంగా తమ కుటుంబాన్ని ఆదుకోవాలని ఆ రైతు విజ్ఞప్తి చేసుకుంటున్నాడు ఉన్న రెండు ఎద్దులు మృతి చెందడంతో ఆ రైతు కుటుంబం దిక్కుతోచని పరిస్థితిలో ఉన్నారు.

# వయోవృద్ధులకు ఇంటి వద్దకే రేషన్ బియ్యం అందజేత

### బద్వేల్ ఎమ్మార్వో ఉదయ భాస్కర్ రాజు..!



**బద్వేల్, మేజర్‌న్యూస్:** బద్వేల్ మున్సిపాలిటీపరిధిలోనీ జిల్లా కలెక్టర్ ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు ఈ నెల నుంచి 65ఏళ్లు దాటిన వృద్ధులకు ఇంటి వద్దకే రేషన్ బియ్యం అందజేస్తామని ఉదయభాస్కర్ రాజు తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలకు అందజేసే రేషన్ బియ్యం పంపిణీ చేయు విధానాన్ని మంగళవారం రేషన్ షాపులను తనిఖీ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూరేషన్ బియ్యం కోసం రేషన్ షాపుల వద్దవేచి ఉండడంవల్ల తీవ్రంగా ఇబ్బందులకు గురవుతున్నారని సాంకేతిక లోపాల వల్ల గంటల తరబడి రేషన్ బియ్యం కోసం వృద్ధులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొనికూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రేషన్ షాపుల వద్ద వయోవృద్ధులు రేషన్ బియ్యం కోసం వారు పడుతున్న బాధలు దృష్టిలో ఉంచుకొని ఇంటి వద్దకే డీలరు అధికారుల పర్యవేక్షణలో ప్రతి నెల 5వ తేదీ లోపలరేషన్ బియ్యం పంపిణీ చేసే విధంగాకార్యక్రమం చేపట్టారు. అందులో భాగంగా బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని బద్వేల్ ఎమ్మార్వో ఉదయ భాస్కర్ రాజు ఆధ్వర్యంలో సివిల్ సప్లై డ్యూటీ శివకుమార్ మంగళవారం ఆంజనేయ నగర్ వార్డులో ఉండే రేషన్ షాప్ నెంబర్ 24 అదేవిధంగా 17 షాప్ నెంబర్ పరిధిలోని వృద్ధులకు ఇంటి వద్దకే రేషన్ బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా రేషన్ బియ్యం అందుకున్న వృద్ధులు రేషన్ షాపుల వద్ద గంటల తరబడి వేచి ఉండలేక తీవ్ర ఇబ్బందులకు గురి అవుతూ ఉండేవారమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన తర్వాత కూటమి నాయకుల సమాలోచనలతో ఇంటివద్దకే రేషన్ బియ్యం పంపిణీకార్యక్రమం చేపట్టడం చాలా ఆనందంగా ఉంది అన్నారు. ఈ సందర్భంగా బద్వేల్ ఎమ్మార్వో ఉదయ భాస్కర్ రాజు మాట్లాడుతూ ఇకనుంచి వయోవృద్ధులు వికలాంగులు మంచానికే పరిమితమైన కార్డుదారులురేషన్ బియ్యం కోసం రేషన్ షాపుల వద్దకి రావలసిన అవసరం లేదని మీ ఇంటి వద్దకే రేషన్ షాపులో పంపిణీ చేసే నిత్యవసర సరుకులుసంబంధించి మీ ఇంటి వద్దకే రేషన్ డీలర్ అందజేస్తారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై డిటీ శివకుమార్ రేషన్ షాప్ డీలర్ల సంఘం అధ్యక్షుడు నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్వో రేషన్ షాపులు ఆకస్మిక తనిఖీ



**చాపాడు, మేజర్‌న్యూస్ :** చాపాడు మండల పరిధిలోని సోమాపురం నాగాయపల్లె, సిద్ధారెడ్డిపల్లె, నక్కలదిన్నె, అనంతపురం రేషన్ షాప్‌లను మండల రెవెన్యూ అధికారి రమకుమారి మంగళవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భం గా ఎమ్మార్వో మాట్లాడుతూ వికలాంగులకు, 60 సంవత్సరములు నిండిన వృద్ధులకు ఇంటి దగ్గరే రేషన్ పంపిణీ చేయాలని డీలర్లకు సూచించారు. కొలతలు తేడా రాకుండా ప్రతి ఒక్కరికి బియ్యం అందే విధంగా చూడాలని డీలర్లను ఆదేశించారు. ఈ తనిఖీల్లో డిటి కృష్ణారెడ్డి, వీఆర్వో సుబ్బన్న పాల్గొన్నారు.

# వృద్ధులకు, వికలాంగులకు ఇంటి వద్దనే రేషన్ పంపిణీ

### తహసిల్దార్ హరినాథ్ రెడ్డి



**వేంపల్లి, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం రేషన్ షాపుల ద్వారా పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యాన్ని వృద్ధులకు, వికలాంగులకు ఇంటి వద్దనే దేశంలో పంపిణీ చేస్తారని తహసిల్దార్ హరినాథ్ రెడ్డి చెప్పారు. మంగళవారం శ్రీరాం నగర్ లోని కాలేజ్ రోడ్ లో ఉన్న 8వ డీలర్ షాపు ద్వారా నడవలేని వృద్ధులకు, వికలాంగులకు ఇంటి వద్దకే వెళ్లి డీలర్ ఏలిశమ్మ నుండి తహసిల్దార్ హరినాథ్ రెడ్డి రేషన్ బియ్యాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 65 సంవత్సరాలు పైబడిన వృద్ధులు ఉంటే అలాంటి వారందరికీ ప్రతినెల డీలర్ ఇంటి వద్దకే వెళ్లి బియ్యాన్ని అందజేయడం జరుగుతుందన్నారు. అలాగే నడవలేని వికలాంగులకు కూడా బియ్యం ఇంటి వద్దనే సరఫరా చేయడం జరుగుతుందన్నారు. రేషన్ బియ్యం కోసం కార్డుదారులు ఇబ్బందులు పడాల్సిన అవసరం లేదన్నారు. ప్రతి నెల 15వ తేదీ వరకు రేషన్ బియ్యాన్ని డీలర్లు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఉదయము సాయంత్రం రెండు పూటలా డీలర్ షాపుల వద్ద బియ్యం కార్డుదారులకు పంపిణీ చేయడం జరుగుతుందని కాబట్టి కూలీలు పనులకు వెళ్లి వచ్చిన తర్వాత కూడా రేషన్ షాపుల వద్దకు వెళ్లి రేషన్ బియ్యాన్ని తీసుకోవచ్చు అన్నారు. తూకాలలో కూడా డీలర్లు మోసం చేయరాదని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ లోకేష్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లా సమగ్ర సమాచారంతో "గ్రామదర్శిని"

### జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి



**కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్ :** జిల్లా సమగ్ర సమాచారాన్ని మరింత సులబతరంగా తెలుసుకునేందుకు "గ్రామదర్శిని" అనే ప్రత్యేక యాప్ ను రూపొందించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. మంగళవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో.. జిల్లాకు సంబంధించి సమగ్రమైన సమాచారాన్ని ప్రజలు సులభంగా తెలుసుకునే అంశంపై... అమరావతి నుండి వచ్చిన యాప్ డెవలపర్స్, సంబందిత శాఖల అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జూమ్ ద్వారా జేసీ అదితిసింగ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లా యొక్క సమాచారాన్ని, జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను విశ్వ వ్యాప్తం చేసే దిశగా.. ఒకే చోట జిల్లాకు సంబంధించిన అన్ని రకాల సమాచారాన్ని.. ప్రజలు సమగ్రంగా, సులువుగా తెలుసుకునేందుకు "గ్రామదర్శిని" అనే యాప్ ను రూపొందించడం జరిగిందని తెలిపారు. గ్రామ స్థాయి నుండి మండల, డివిజన్, జిల్లా స్థాయి వరకు ఈ యాప్ ద్వారా అన్ని శాఖలకు సంబంధించిన సమాచారాన్ని సులువుగా తెలుసుకోవచ్చన్నారు. గ్రామ దర్శిని (గ్రామ మానిటరింగ్ సిస్టమ్) యాప్ ద్వారా.. గ్రామాల్లో డోర్ టూ డోర్ చెత్త కలెక్షన్, ఎస్డబ్ల్యుపిసి, ల్యాండ్ సర్వే, విలేజ్ మ్యాపు, అడంగల్, దీపం గ్యాస్ సరఫరా, గ్రామీణ నీటి సరఫరా, పౌరసరఫరాల వివరాలు, వివిధ పౌర సేవలకు సంబంధించిన సమాచారాన్ని తెలుసుకోవచ్చన్నారు. ఈ గ్రామదర్శిని తోపాటు.. పోస్టల్ మానిటరింగ్ సిస్టం, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం, వెండర్ కనెక్ట్ వంటి యాప్ లను ఎన్.ఐ.సి. సెంటర్ సహకారంతో.. జిల్లా వెబ్ సైట్ నందు, ప్లే స్టోర్ నందు కుడా డౌట్ లోడ్ చేసుకోవచ్చని తెలిపారు. కాగా.. ప్రస్తుతం ప్రభుత్వం అమలు చేస్తున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనంకు సంబంధించి రూపొందించిన యాప్ నిర్వహణ, పర్యవేక్షణ సంబంధించిన అంశంపై.. పిపిటి ద్వారా డెవలపర్స్ జిల్లా కలెక్టర్ కు వివరించగా యాప్ డిజైన్, ఫీచర్స్, పనితీరుపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ముందుగా జిల్లా కేంద్రం కడపలో.. పలు పాఠశాలలు, హాస్టళ్లలో ఇప్పటికే సిద్ధం చేసిన సెంట్రలైజ్డ్ ఆటోమేషన్ ఆఫ్ కిచెన్స్ (మోడల్ కిచెన్) ద్వారా రానున్న విద్య సంవత్సరం నుండి యాప్ ద్వారా నిర్వహణ, పర్యవేక్షణ చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీవో హజరతయ్య, డీఈవో శంశుద్దిన్, ఆగ్రోస్ డిఎం, ఎడిపి జిల్లా పర్యవేక్షకులు జోయల్ విజయ్ కుమార్, ఎస్ఎస్ఏ, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి సత్య కుమార్‌తో సుంకర శ్రీనివాస్ భేటి



**కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్:** రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్‌తో జనసేన పార్టీ ఉమ్మడి కడప జిల్లా కోఆర్డినేటర్, కడప అసెంబ్లీ ఇంచార్జ్ సుంకర శ్రీనివాస్ మర్యాదపూర్వక భేటీ అయ్యారు. మంగళవారం అమరావతి సెక్రటేరియట్‌లో మంత్రి సత్య కుమార్ యాదవ్‌ను ఆయన క్యాబిన్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మంత్రికి శాలువా కప్పి సన్మానం చేశారు. అనంతరం భేటీలో పలు అంశాలపై సుదీర్ఘంగా పరస్పరం స్నేహపూర్వకంగా చర్చించుకున్నారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ప్రజలందరికీ తెలియజేయాలి

### ఆశా కార్యకర్తలతో ప్రభుత్వ వైద్యాధికారులు – డాక్టర్ సురేష్ బాబు, డాక్టర్ వికేశిత, డాక్టర్ హేమలత



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని అన్ని గ్రామాలలోపరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని గ్రామాల్లోని ప్రజలకు ఇంటికి వెళ్లి ఆశా కార్యకర్తలు తెలియజేయాలని మండల ప్రాథమిక వైద్యాధికారులు డాక్టర్ సురేష్ బాబు, డాక్టర్ వికసిత, డాక్టర్ హేమలత లు తెలిపారు. మంగళవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. దువ్వూరు ప్రాదమిక అరోగ్య కేంద్రం, ఆశా డే మీటింగ్ నిర్వహించినారు, ఈ కార్యక్రమములో డాక్టర్.సురేష్ బాబు, డాక్టర్ వికసిత, డాక్టర్ హేమలత ల ఆధ్వర్యంలో నిర్వహించారు.ముఖ్యంగా యోగ కార్యక్రమాలు గురించి, జిల్లా కలెక్టర్, డిఎంహెచ్ ఓ ఆదేశాల ప్రకారం ఈ నెల 21వరకు యోగ సాధన కార్యక్రమాలు చేపట్టాలని తెలియజేశారు, అనంతరం ప్రభుత్వ వైద్యాధికారులు ఆశా డే మీటింగ్ లో డయేరియా ప్రివెన్షన్ గురించిగురించి అవగాహన తెలియజేశారు, అలాగె పరిసరాలు పరిశుభ్రత, గురించి అవగాహన కార్యక్రమము తెలియజేయడం జరిగింది. అలాగె ఏఎన్ సి, పి ఎన్ సి మరియు ఆల్ ఇండికేటర్స్ గురించి రివ్యూ చేయడం జరిగినది, అలాగే అతిసారా వ్యాధుల గురించి జాగ్రత్తలు, గురించి కార్యక్రమంలో డాక్టర్ వికసిత వారికి సూచించారు, మరియు రాజగోపాల్ ఆరోగ్య విస్తరణ అధికారి ఈ కార్యక్రమంలో సీజన్ వ్యాధుల్లో భాగంగా మలేరియా దోమ గురించి, ఈడీస్, కులెక్స్ ఆడదోమ వల్ల దోమకాట వల్ల వస్తుంది ,నివారణ పద్ధతులు, పరిశుభ్రహాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి ప్రతి శుక్రవారం ఫ్రైడే పాటించాలి అలాగే మురికి గుంటల్లో అబేట్ ద్రావకాన్ని చల్లాలి, దోమల వల్ల వచ్చే వ్యాధుల గురించి మరియు ఎన్ సి డి 3.0 క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు గురించి మరియు లేప్రసి , సీజనల్ వ్యాధుల భాగంగా నీళ్ళ వ్యాధుల, గాలి ద్వారా, కిటకముల ద్వారా వచ్చే వ్యాధుల గురించి వారికి అవగాహన కల్పిం చడమైనది. అడలో సెంట్ బాలికల గురించి మాట్లాడుతూ, రుతుక్రమము లో పరిశుభ్రత మరియు లైంగిక విద్యగురించి తెలియజేయడం జరిగింది, కార్యక్రమంలో సూపర్వైజర్లు శాంతకుమారి,సువర్ణ , శివగాంగరాజు, వీరాంజి నేయులు మరియు ఏ ఎన్ ఎమ్ లు, సిహెచ్వోలు,ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# 6వ తేదీ నుంచి 30 వరకు మెగా డిఎస్సీ పరీక్షలు

**కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :** మెగా డి. యస్సి. 2025 సంబం దించి వై.యస్.ఆర్. కడప జిల్లా నందు 06వ తేదీ నుండి 30వ తేదీ వరకు పరీక్షలు జరగనున్నాయి. ఈ సందర్భంగా కలెక్టర్ ఆధ్వర్యంలో విద్యుత్ శాఖ, పోలీసుశాఖ, వైద్యశాఖ, రవాణాశాఖ అధికారులతో మంగళవారం కలెక్టరేట్ నందు మీటింగు నిర్వహించి పరీక్షకు హాజరగు అభ్యర్థులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా చూసుకొనవలయు నని జిల్లా కలెక్టరు శ్రీధర్ చెరుకూరి ఆయా శాఖాధికారులకు ఆదేశాలు జారీ చేశారనా జిల్లా విద్యాశాఖాధికారి డా. షంషుద్దీన్ తెలిపారు.

# వెన్నుపోటు దినం'లి ర్యాలీనీ విజయవంతం చేయండి

## జిల్లా ఎంపీ అవినాష్ రెడ్డి పిలుపు



పులివెందుల మేజర్ న్యూస్ నేడు పులివెందులలో జరగబోయే 'వెన్నుపోటు దినం' ర్యాలీనీ విజయవంతం చేయాలనీ పార్లమెంట్ సభ్యులు అవినాష్ రెడ్డి పిలుపునిచ్చారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రపిలుపు మేరకు ఈనెల 4వ తేదీ అనగా (బుధవారం) నిర్వహించనున్న వెన్నుపోటు దినం నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పార్ల మెంట్ సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డి పిలుపునిస్తూ, కార్యక్రమం విజయవంతానికి సహకరించాలని ఎంపీ అవినాష్ రెడ్డి నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 2025 జూన్ 4 నాటికి ఏడాదిపూర్తవుతుందన్నారు. ఏడాది కాలంలో ప్రభుత్వం ఇచ్చిన ఏ ఒక్కహామీలు (సూపర్-6 వంటి) అమలు చేయలేద న్నారు. పైగా ఉన్న పథకాలు తీసేశారు. నేడు పులివెందులలో జరగబోయే ఈ కార్యక్రమంలో పులివెందుల వైఎస్సార్‌సీపీ అనుబంధ విభాగాల అన్ని మండలాల అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్ని విజయవంతం చేయవల సిందిగా కోరుచున్నామని తెలియజేశారు.

# మరమ్మతులకు నోచుకోని చేతి పంపులు

## ప్రజా సమస్యను పట్టించుకోని అధికారులు ... తాగునీరు కోసం అవస్థలుపడుతున్న ప్రజలు





చెన్నూరు మేజర్ న్యూస్:

మండలంలోని శివాలపల్లి పంచాయతీలోని గోపవరం, శివాలపల్లి హరిజనవాడలో చేతి పంపులకు మరమ్మతులు చేయక పోవడంతో వినియోగానికి నోచుకోవడం లేదు దీంతో సంవత్సరాలుగా నిరుపయోగంగా మారాయి. రెండు గ్రామాల్లో దాదాపు 170 ఇళ్ల ఉండగా రెండు గ్రామాలకు ఒకే బోరు ద్వారా తాగునీటి అవసరాలు తీరుతున్నాయి. శివాలపల్లి వద్ద ఉన్న నీటి ట్యాంకు ద్వారా రెండు గ్రామాలకు తాగు నీరు అందుతోంది. అయితే ఎప్పుడైనా తాగు నీటి బోరు పాడైపోతే గ్రామస్థులకు తాగునీటికీ ఇబ్బంది లేకుండా ఉండేందుకు కొన్ని చేతి పంపులకు సోలార్ ఏర్పాటు చేసి వీధి కుళాయిలకు సరఫరా అయ్యేందుకు కనెక్షన్ ఇచ్చారు. సోలార్ ద్వారా వీధులకు సంబంధించి కొళాయి లు పాడైనా ఇంతవరకు మరమ్మతులకు నోచుకోవడం లేదు. తాగునీటి బోరు ఏమైనా రిపేర్ వస్తే మరమ్మతులు చేయడానికి కనీసం రెండు మూడు రోజులు పడుతుందని దీంతో తాగునీటి సమస్య వచ్చినప్పుడు ఆయా సోలార్ నీటి పంపులు, చేతిపంపులపై ఆధారపడిన గ్రామ ప్రజలు నీటి సమస్యలతో అల్లాడుతున్నామని వాపోతున్నారు. పెన్నాకు వర్షపు నీరు రావడంతో తాగునీటి మోటార్ పాడై రెండు రోజులుగా తాగునీరు రాలే దని రెండు గ్రామాల్లో దాదాపు 300 పశువులు ఉన్నాయని వాటికీ తాగునీరు కావాలంటే దాదాపు రెండు కిలో మీటర్లు వెళ్లి తాగునీరు తెచ్చుకోవాలని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయితే గ్రామంలో సోలార్ మోటార్ కోసం ఏర్పాటు చేసిన స్టార్టర్‌లో విద్యుత్‌వైర్ కాలిపోయి,చేతి బోర్లు పాడై సంవత్సరాలు గడుస్తున్నా మరమ్మతులకు నోచుకోవడం లేదని గ్రామ ప్రజలు వాపోతున్నారు. చేతిపంపులు అందుబాటులో ఉండే సమయంలో నీటి కొరత ఉండేది కాదని ఈ విషయంపై పలుసార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా మరమ్మతులకు చర్యలు తీసుకోలేదని గ్రామస్థులు చెబుతున్నారు. అన్ని ఉన్నా అల్లుడు నోట్లో శని అనే చందంగా కూత వేటు దూరంలో పెన్నానది, సమీపంలో ఉన్న మా సమస్య ఇలా ఉందని ఇప్పటికైనా అధికారులు స్పందించి మరమ్మ తులు చేసి నీటి సమస్య లేకుండా పరిష్కరించాలని కోరుతున్నారు.

# ఎంపీ సీఎం రమేష్ సీఎం సురేష్ తీరును ఖండించిన గ్రామస్తులు



కడప సిటీ మేజర్ న్యూస్ లోక్ సభ సభ్యుడు సీఎం రమేష్, ఆయన సోదరుడు సీఎం సురేష్‌నాయుడు తీరును తీవ్రంగా ఖండిస్తున్నామని జిల్లాలోని పొట్ల దుర్తి గ్రామస్తులు తెలిపారు. మంగళవారం కడప నగరంలోని వైఎస్సార్ మెమోరియల్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో పొట్లదుర్తికి చెందిన వరప్రసాద్‌రెడ్డి తో పాటు గ్రామస్తులు మాట్లాడారు. గ్రామంలోని పెద్దమ్మ తల్లి ఆలయానికి సంబంధించి భూమిని కబ్జా చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తు న్నామన్నారు. ఈ ఆలయ ప్రహారీ నిర్మాణా నికి అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ గతంలో తన కోటా కింద నిధులు మంజూరు చేసి నేడు పనులు చేపట్టడంలో అంతర్యం అందరికీ తెలిసిం దేనన్నారు. కబ్జా చేసిన విషయం వెలుగులోకి వస్తుందన్న కారణంతోనే నేడు కూటమి ప్రభుత్వంలో ప్రహారీ గోడను నిర్మాణానికి చర్యలు చేపట్టారన్నారు. ఆలయ స్థల విషయంగా అధికారులకు ఫిర్యాదు చేయడంతో పాటు కోర్టును ఆశ్రయించా మన్నారు. ఆలయానికి సంబంధించిన మొత్తం స్థలంలో ఆక్రమణలను తొలగించిన తర్వాతే అభివృద్ధి పనులు ప్రారంభించాలని కోరుతున్నామన్నారు. దేశానికి స్వాతంత్ర్యం లభించినా పొట్లదుర్తికి స్వాతంత్ర్యం రాలేదన్నారు. దళిత బడుగు బలహీన వర్గాలకు ఇల్లు కట్టినప్పటికీ నేటికీ ఆ పట్టాలు ఇవ్వక పోవడం వెనుక సీఎం రమేష్ నాయుడు హస్తం ఉందన్నారు. గత ఎన్నికల తర్వాత పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే కోట్లాది రూపాయల అక్రమ ఇసుకకు తెర తీశారన్నారు. రాజ కీయాలు నీ వద్దనే నేర్చుకున్నామన్న విషయాన్ని సీఎం రమేష్ తెలుసుకోవాలని హితవు పలికారు. కార్యక్రమంలో లక్ష్మిరెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, వీరారెడ్డి, రామానుజన్ రెడ్డి, సా రెడ్డి, ఓబుల్ రెడ్డి, శివ, సుధాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

# బహుమతులు ప్రదానం



పోరుమామిళ్ల మేజర్ న్యూస్ పోరుమామిళ్ల శాఖా గ్రంథాలయంలో ఏప్రిల్ 28 వ తేదీ నుండి పౌర గ్రంథాలయ శాఖ మరియు జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో వేసవి విజ్ఞాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సోమవారం విద్యార్థులకు కథలు, చిత్రలేఖనం క్విజ్ వంటి పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు యు.టి.ఎఫ్ నాయకులు చెన్నయ్యఏ.పీ.టీ.ఎఫ్ నాయకులు కల్లూరి కృష్ణారెడ్డి చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్య క్రమంలో వారు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహిం చాలంటే పుస్తక పఠనం తప్పనిసరన్నారు. అనంతరం గ్రంథాలయ అధికారి ఆఫ్రిది చేతుల మీదుగా వారికి శాలువ, పూలమాలతో సన్మా నించడం జరిగింది. కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక నాయకులు దాదా పీర్, ఖాసిం వల్లి ఉపాధ్యాయులు అబ్దుల్ హుస్సేన్, పీర్ భాష, గ్రంధాలయ పాఠకులు రంగనాయకులు, ఖదీర్, ఖాజావలి పాల్గొన్నారు.

# వెన్నుపోటు దినం కాదు... ప్రజలు మీకు ఇచ్చిన వీడ్కోలు దినం

## టిడిపి మండల అధ్యక్షుడు ఎస్‌పిజిఆర్



పెండ్లిమర్రి మేజర్ న్యూస్: వెన్నుపోటు దినం కాదు వైసీపీ నాయకు లను ఇళ్లకు పంపిన రోజుగా పేరు పెట్టొ=కుని జరుపుకోవాలని, మిమ్మల్ని ప్రజలు చీ కొట్టి ఇళ్లకు పంపినా కూడా మీరు సిగ్గు ఎగ్గు లేకుండా ఇంకా ఏదో ఒక సాకుతో ప్రజల్లోకి వెళ్లాలనే ఉద్దేశంతో వెన్నుపోటు దినం అనే వంకతో ఎన్ని ప్రయత్నాలు చేసినా ప్రజలకు కల్లబొల్లి మాటలు చెప్పినా మిమ్మల్ని నమ్మరని, చంద్రబాబు చెప్పిన హామీలు నూటికి నూరు శాతం తప్పకుండా నెరవేరు స్తారని,, చంద్రబాబు నాయుడు లాంటి ముఖ్య మంత్రి ఈ రాష్ట్రానికి దొరకడం అదృష్టంగా భావించాలని, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ ప్రజలకు మంచి సేవలు కల్పిస్తున్న నాయకునిపై బురద చల్లటం మానుకొని ఈ నాలుగు సంవత్సరాలు ఇళ్లలో కూర్చొని కాలక్షేపం చేస్తే బాగుంటుందని ఆయన హితవు పలికారు.

# మలేరియా నివారణపై అవగాహనా ర్యాలీ




చెన్నూరు మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి బస్టాండ్ వరకు మంగళవారము ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారులు,మలేరియా సబ్ యూనిట్ అధికారి,సిబ్బంది ఆశాలతో మలేరియా వ్యతిరేక మాసోత్సవంలో భాగంగా ర్యాలీ అవగాహనా ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ చెన్నారెడ్డి మాట్లాడుతూ జూన్ 1వ తేదీ నుండి జూన్ 30 తేదీ వరకు అన్ని గ్రామాలలో మలేరియా వ్యతిరేక మాసోత్సవం కార్యక్రమాలు నిర్వహించి మలేరియా నివారణ పై ప్రజలకు అవగాహనా కల్పించడం జరుగుతుందన్నారు.ప్రస్తుతం వర్షాలు పడుతుండడంతో అంటూ వ్యాధులు ప్రభలకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అందరూ జాగ్రత్త వహించి దోమల నుండి కాపాడుకోవాలని మలేరియా ఎలా వస్తుందని వ్యాధి సోకిన వ్యక్తికి ఉండే లక్షణాలు,వ్యాధి నిర్ధారణ కోసం చేసుకోవాల్సిన పరీక్షలు గురించి తెలిపారు.అలాగే వారి వారి ఇళ్ల పరిసరాలలో తీసుకోవాల్సిన నివారణ చర్యలు గురించి అవగాహనా కల్పించారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు,సిబ్బంది, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత యోగా శిక్షణ కార్యక్రమాలను సద్విని యోగం చేసుకోండి

## మున్సిపల్ కమిషనర్ నరసింహా రెడ్డి



బద్వేల్ మేజర్ న్యూస్ ఉచిత యోగా శిక్షణ కార్య క్రమాలను సద్వినియోగం చేసు కోవాలని బద్వేల్ మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి కోరారు. 11వ అంతర్జాతీయ యోగ దినోత్సవంలో భాగంగా జూన్ 02 నుండి 20 వరకు బద్వేల్ పురపాలక సంఘ కార్యాలయము నందు శ్రీ అమరనాథ్ రెడ్డి మరియు నంద గోపాల్ యోగా గురువుచే ఉచితముగా యోగా శిక్షణా తరగతులు ప్రతిరోజు సాయంత్రం 04.00 గంటల నుండి 05.00 గంటల వరకు పురపాలక సంఘ కార్యాలయ ఆవరణము నందు నిర్వహించ బడునని బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలు హాజరై విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేయడమైనది వివరాల కొరకు మున్సిపల్ అధికారి సునీల్ ఫోను ద్వారా సంప్రదించాలని ఆయన కోరారు ఫోన్ నెంబర్-8317574829కమీషనర్, బద్వేల్ పురపాలక సంఘం.

# హామీల అమలులో కూటం ప్రభుత్వం విఫలం

## ప్రజా దర్బార్లో ఎంపీ అవినాష్ రెడ్డి



పులివెందుల మేజర్ న్యూస్ కూటమి ప్రభుత్వం హామీల అమలులో పూర్తిగా విఫలం అయిందని, రాష్ట్ర ప్రజలను చంద్రబాబు వంచించి మోసం చేస్తున్నారని జిల్లా ఎంపీ అవినాష్ రెడ్డి ప్రజా దర్బార్ లో పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా మంగళవారం తన నివాసం వద్దకు వచ్చినసాయకులు,కార్యకర్తలు, ప్రజలుతో ఆప్యాయంగా పలకరిస్తూ వారి సమస్యలు అడిగి తెలుసుకొని వాటి పరిష్కారానికై సంబంధిత అధికారులతో కడప పార్లమెంట్ సభ్యులువైయస్ అవినాష్ రెడ్డి మాట్లాడి పరిష్కార మార్గానికి అడుగులు వేశారు. ఈ సందర్భంగా ఎంపీ అవినాష్ రెడ్డి మాట్లాడుతూ బుధవారం నిర్వహించబోవు వెన్నుపోటు దినం కార్యక్రమానికి ప్రతి వైసిపి కార్యకర్త నాయకులు కలసి వచ్చి కూటం ప్రభుత్వం చేస్తున్న, అక్రమ కేసులు, అరాచకాలపై,ఎన్నికల ముందు "సూపర్ 6" హామీలతో ప్రజలను మభ్యపెట్టిన కూటమి ప్రభుత్వం, పదిమాసాలు గడిచినా ఒక్క హామీ కూడా పూర్తిగా అమలు చేయలేదన్నారు. ప్రజలకు కూటమి ప్రభుత్వం చేసిన మోసాన్ని వైఎస్ఆర్సిపి అధినేత జగన్మోహన్ రెడ్డి తలపెట్టిన వెన్నుపోటు దినం కార్యక్రమాలతో కూటమి ప్రభుత్వానికి బుద్ధి చెప్పే విధంగా రాష్ట్రవ్యాప్తంగా చేపడుతున్న ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో ప్రజలు కార్యకర్తలు పాల్గొని కార్యక్రమం విజయ వంతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నియోజక వర్గం వైసీపీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# నేడు వెన్నుపోటు దినం ర్యాలీని విజయవంతం చేద్దాం

## వైఎస్ఆర్సిపి యువజన విభాగం అధ్యక్షుడు రామ్ లక్ష్మణ్ రెడ్డి



పులివెందుల మేజర్ న్యూస్ వైఎస్ఆర్సిపి అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కడప ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి నేతృత్వంలో జూన్4వ తేదీ పులివెందులలో జరగబోయే వెన్నుపోటు దినం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైఎస్ఆర్సిపి పులివెందుల నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షుడు రామ్ లక్ష్మణ్ రెడ్డి, విద్యార్థి విభాగం జిల్లా కోశాధికారి రాఘవేంద్ర రెడ్డి పిలుపునిచ్చారు. వారు మాట్లాడుతూ ఎన్నికల ముందు కూటమీ ప్రభుత్వం సూపర్ సిక్స్ మరియు 133 హామీలతో ప్రజాగళం ఉమ్మడి మేనిఫెస్టో 2024 ఎన్నికల్లో చూపెట్టి అధికారం చేపట్టి ఏడాది కావస్తున్న ఏ ఒక్క హామీ నెరవేర్చకపోగా ప్రజలను మభ్యపెట్టి మోసం చేస్తున్న వైనాన్నీ ఎండకడుతూ రేపు పులివెందులలో జరుగు వెన్నుపోటు దినం కార్యక్రమం లో నియోజకవర్గ యువత నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని వైఎస్ఆర్సిపి యువజన విభాగం నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యువజన కార్యకర్తలు తేజ, రాకేష్ మళ్ళీ, జగన్, హరి, పవన్, గణేష్, దాదా వల్లీ పాల్గొన్నారు.

# యోగ ఆసనాలతో సంపూర్ణ ఆరోగ్యం



పులివెందుల మేజర్ న్యూస్ యోగ ఆసనాల ద్వారా మనుషుల ఆరోగ్యానికి ఎంతో దోహదపడతాయని యోగ గురువు వెంకట్రామిరెడ్డి పేర్కొన్నారు ఈ కార్యక్రమాల్లో భాగంగా మంగళవారం 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవంలో భాగంగా పులివెందుల మున్సిపల్ కమిషనర్ డి రాముడు ఆదేశానుసారం మున్సిపల్ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన ఉచిత యోగా శిక్షణా కార్యక్రమంలో యోగా గురువు వెంకట రామిరెడ్డి యోగా శిక్షణా కార్యక్రమానికి హాజరైన వారికి మనిషి ప్రశాంత జీవనానికి యోగా అవసరం అని తెలియజేసి పలు యోగా ఆసనాలు వేయించడమైనది. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది యోగ గురువులు పాల్గొన్నారు

# నేడు వెన్నుపోటు దినాన్ని విజయవంతం చేద్దాం

## వైకాపా మండల కన్వీనర్ ఇరగంరెడ్డి శంకర్ రెడ్డి



దువ్వూరు, మేజర్ న్యూస్ : నేడు మైదు కూరు పట్టణంలో జరిగే వెన్నుపోటు దినాన్ని విజయవంతం చేస్తామని దువ్వూరు మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ ఇరగంరెడ్డి శంకర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం శంకర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ 137 హామీ లతో "ప్రజాగళం" ఉమ్మడి మేనిఫెస్టో 2024 ఎన్నికల్లో చూపెట్టి అధికారం చేపట్టి ఏడాది అయినా ఏ ఒక్క హామీ నెరవేర్చక పోగా ప్రజలను మభ్యపెట్టి రైతులను, మహిళలను, నిరుద్యోగ యువకులను, విద్యార్థులను మోసం చేస్తున్న వైనాన్ని ఎండగడుతూ వైయస్సార్సీపి అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వైయస్సార్సీపి క్రమ శిక్షణ కమిటి చైర్మన్ మాజీ ఏమ్మెల్యే శెట్టిపల్లె రఘు రామిరెడ్డి ఆధ్వర్యంలో నేడు జూన్ 4వ తేదీన ఉదయం 9 గంటలకు మైదుకూరు మున్సిపాలిటీ పోరుమామిళ్ల రోడ్డు శ్రీ అంకాలమ్మ తల్లి దేవాలయం నుంచి ఎంపీడీవో ఆఫీస్ వరకు నిర్వహించనున్న ర్యాలీలో రైతులు, మహి ళ లు, నిరుద్యోగ యువకులు, విద్యార్థులు, ఎంపీపీ, జెడ్పిటిసి, సర్పంచులు, ఎంపీటీసీలు, వైఎస్ ఆర్సిపి నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొని విజయ వంతం చేయాలని శంకర్ రెడ్డి తెలిపారు.

# ఉపాధి శ్రామికులతో యోగా : ఎంపీడీవో




సింహాద్రిపురం మేజర్ న్యూస్ సింహాద్రిపురం మండల పరిధిలోని నిడివెల్ల గ్రామంలో ఉపాధి శ్రామికులతో ఎంపీడీవో కృష్ణమూర్తి యోగ చేయించారు. అనంతరం మాట్లాడుతూ ప్రజలకు యోగాపై అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోం దన్నారు. ప్రతి ఒక్కరి జీవన విధానంలో యోగాసనాలు ఒక భాగం కావాలని, ఆరోగ్యంగా జీవించేందుకు యోగా సనాలను ఆచరిం చాల ని సూచనలు సలహాలు అంది స్తూ యోగా కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమం లో ఉపాధి శ్రామికులు పాల్గొన్నారు

# శ్రీశ్రీ మహంకాళి అంకాలమ్మ వారి బ్రహ్మోత్సవాలలో నల్లేరు విశ్వనాధ రెడ్డి



బద్వేల్ మేజర్ న్యూస్.. బద్వేల్ నియోజకవర్గంలోని కోడూరు మండలము రాజు పాలెం గ్రామంలో గల శ్రీశ్రీశ్రీ మహం కాళి (అంకాలమ్మ) వారి బ్రహ్మోత్సవాల (తిరుణాల) సందర్భముగా మంగళవారంగ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానము మేరకు బద్వేల్ నియోజకవర్గ అదనపు సమన్వ యకర్త నల్లేరు విశ్వనాధ రెడ్డి కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామ పెద్దలు అమ్మ వారికి ప్రత్యేకపూజాది కార్యక్రమాలు నిర్వహించారు అనంతరం అమ్మవారితీర్థ ప్రసాదములు అందజేశారు. అనంతరం వైసిపి బద్వేల్ నియోజకవర్గం వాదనపు సమన్వయ కర్త విశ్వనాథరెడ్డిని ఆలయ కమిటీ వారు పూలమాలశాలవతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వైసిపి కోడూరు మండల నాయకులు దుగ్గిరెడ్డి బద్వేల్ నియో జక వర్గ వైసిపిముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# భూమి నుండి బయల్పడిన వినాయక విగ్రహం

## స్థానికుల పూజలు



పెండ్లిమర్రి మేజర్ న్యూస్. మండలంలోని కొత్త గిరిజపల్లి పంచాయితీ, వెల్లటూరు పొలంలో, రెడ్డిపల్లి గ్రామానికి చెందిన కరమళ్ళ నడిపి సుబ్బారెడ్డి బేతాళ ఆంజనేయ స్వామి గుడి వద్ద ఉన్న తమ పొలంలో మంగళవారం మూడు గంటల ప్రాంతంలో తన పొలంలో సేద్యం చేయిస్తుండగా భూమి నుండి వినాయకుని విగ్రహం బయటపడటం జరిగింది. ఈ విషయాన్ని గ్రామ ప్రజలకు తెలియజేయగా వెంటనే కొద్దిమంది అక్కడికి చేరుకొని వినాయకుని విగ్రహానికి పూజలు చేయటం విశేషం. మరి ఈ విగ్రహం ఏ కాలానికి చెందినదో తెలియ రావలసి ఉంది.

# జూన్ 4న వెన్నుపోటు దినం విజయవంతం చేద్దాం

## 22వ వార్డు వైకాపా కౌన్సిలర్ లక్ష్మీ భార్గవి



పులివెందుల మేజర్ న్యూస్ జూన్ 4న వెన్నుపోటు దినం విజయ వంతం చేద్దాం అని, అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన కూటమి ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమం ఎక్కడ ఉందని మహిళ కౌన్సిలర్ లక్ష్మీ భార్గవి పేర్కొన్నారు. వైయస్సార్సీపి అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కడప జిల్లా ఎంపీ అవినాష్ రెడ్డి నేతృత్వంలో జూన్ 4వ తారీఖున నిర్వహించనున్న వెన్నుపోటు దినం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైసిపి నాయకులు, కార్యకర్తలుకు పులివెందుల మహిళా కౌన్సిలర్ లక్ష్మీ భార్గవి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ మరియు 133 హామీలతో "ప్రజాగళం" ఉమ్మడి మేనిఫెస్టో 2024 ఎన్నికల్లో చూపెట్టి అధికారం చేపట్టి ఏడాది కావస్తున్న ఏ ఒక్క హామీ నెరవేర్చక పోగా ప్రజలను మభ్యపెట్టి మోసం చేస్తున్న వైనాన్ని ఎండ కడుతూ జూన్ 4న పులివెందులలో జరుగు వెన్నుపోటు దినం కార్యక్రమంలో ప్రతి మహిళా కౌన్సిలర్లు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయ వంతం చేయాలని పిలుపునిచ్చారు.

# ఉపాధి కూలీలకు డబ్బులు ఎప్పుడిస్తారో?


## సిపిఐ మండల కార్యదర్శి సునీల్ కుమార్

కలసపాడు, మేజర్ న్యూస్: కలసపాడు మండలం లోని ఉపాధి హామీ పథకంలో పనిచేసిన కూలీలకు ఉపాధి హామీ చట్టం కింద చేస్తున్న పని కి, తగిన కూలీ డబ్బులు వెంటనే విడుదల చేయాలని సీపీఐ మండల కార్య దర్శి గుడిమె సునీల్ కుమార్ డిమాండ్ చేశారు మంగళవారం కలసపాడులో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులు ఉపాధి కూలీలపట్ల వివక్ష చూపుతున్నారని ఆయన పేర్కొన్నారు కూలీల పట్ల ఉపాధి హామీ చట్టం అమలు చేయడం లో నిర్లక్ష్యం గా వ్యవహరించే వారి పట్ల ఉన్నతాధికారులు స్పందించి వెంటనే ఉపాధి హామీ డబ్బులు విడుదల చేసి కూలీల ను ఆదుకోవలని ఆయన డిమాండ్ చేశారు.

# ఒంటికి యోగా మంచిదేగా

పెండ్లిమర్రి, మేజర్ న్యూస్ నేటి మానవ జీవితం అస్తవ్యస్తంగా ఉరుకులు పరుగులతో సాగిపోతోంది. పాశ్చాత్య పోకడలతో, కొత్తదనం పేరిట మనిషి జీవిత విధానం లో అసంబద్ధత చోటు చేసుకుంటోంది.. దీనివల్ల ఆరోగ్యం కూడా దూరమవుతూ అనారోగ్యాలతో దెబ్బతింటోంది. అందుకే ప్రస్తుతం యోగాకు విస్తృత ప్రాచుర్యం కల్పించవలసి అవసరంవస్తుంది... పురాతన భారతీయ ఆచార వ్యవహారాల్లో ముఖ్య మైనది యోగా అని చెప్పవచ్చు ముఖ్యంగా యోగాలోని సూర్య నమస్కారాల్లో ఎన్నో ఆరోగ్య రహస్యాలు ఉన్నాయని గ్రహించి, మళ్లీ వాటిని అనుసరించేందుకు ఆసక్తి చూపుతూ ఉండటం విశేషం. ఈనెల 21,వ తేదీన నిర్వహించబోయే యోగాడే కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని పెండ్లిమర్రి మండలం వెల్లటూరుకు చెందిన యోగా గురువులు పోతు శ్రీనివాస్‌రెడ్డి. చందా వెంకట్ రెడ్డిలు మాట్లాడుతూ, యోగా చేయడం వల్ల మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దృఢత్వం పెంపొందించుకోవచ్చని, డబ్బుతో ఆరోగ్యాన్ని కొనలేమని అది కేవలం యోగాతోనే సాధ్య మవుతుందని తెలుపుతూ యోగాపై ఆసక్తి ఉన్నవారికి వెల్లటూరు ఉన్నత పాఠశాలలో ఉదయం 5 గంటల నుండి 7 గంటల వరకు శిక్షణ ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ



ఎర్రగుంట్ల మేజర్ న్యూస్: జమ్మల మడుగు నియోజకవర్గం శాసనస భ్యులు ఆదినారాయణ రెడ్డి, జమ్మలమడుగు నియోజ వర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ చదిపిరాళ్ల (భూపేష్) సుబ్బరామిరెడ్డిల వారి ఆదేశాల మేరకు మంగళవారం ఎర్రగుంట్ల తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో సీఎం సహాయ నిధి రూ. 4,52,000 నగదు చెక్కు లను లబ్ధిదారులకు అందజేశారు. ఎర్రగుంట్ల మండలం ఎన్డీఏ కూటమి ఇన్చార్జి మధుసూదన్ రెడ్డి, ఎర్రగుంట్ల మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మోహన్‌రెడ్డిలో లబ్ధిదారులకు ఈ చెక్కులను పంపిణీ చేశారు. ఎర్రగుంట్ల కార్యక్రమంలో మున్సిపాలిటీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సంజీవరెడ్డి కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వార్డు కౌన్సిలర్ ఆలీని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



ఎర్రగుంట్ల మేజర్ న్యూస్: ఎర్ర గుంట్ల మున్సిపల్ పరిధిలోని 20వ వార్డు వైఎస్ఆర్సిపి కౌన్సిలర్ మహమ్మద్ అలీని జమ్మలమడుగు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్ రెడ్డి మంగళవారం పరామర్శించారు. కౌన్సిలర్ మహమ్మద్ అలీ ఆరోగ్యం బాగాలేక ఇంటి వద్దనే ఉన్నారు. ఈ విషయం తెలుసు కున్న మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్‌రెడ్డి వెంటనే కౌన్సిలర్ ఆలీ ఇంటి వద్దకు వెళ్లి పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని పలు సూచ నలు అందించారు. వైఎస్ఆర్సిపి కార్యకర్తలకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.

# విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపండి

## ఆ దిశగా ప్రభుత్వం కృషి చేయాలి

## పెండ్లిమర్రి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ మహబూబ్ బాషా

పెండ్లిమర్రి, మేజర్ న్యూస్ రాష్ట్రంలో విద్యాశాఖ అధికారులు విడుదల చేసిన పదవ తరగతి ఫలితాలు కొద్ది మంది విద్యార్థుల భవిష్యత్తును ఆందోళనలో పడ వేసిందని ప్రశ్న పత్రాలను తప్పులతడకగా దిద్దడంతో ఎంతోమంది విద్యార్థులు వెయ్యి రూపాయలు కట్టి రీవాల్యుయేషన్ కోసం దరఖాస్తు చేసుకున్నారని,, విద్యాశాఖ మంత్రి లోకేష్ బాబు ఫలితాలను వారంలోపే ప్రకటించామని గొప్పలు చెప్పుకోవడం, తీరా ఫలితాలు వచ్చాక విద్యార్థులు అయోమయంలో ఆశ్చర్యానికి గురి కావడం, ప్రశ్న పత్రాల ను దిద్దడంలో అధికారులు పూర్తిగా విఫలం అవ్వటం కూటమి ప్రభుత్వ చేతగాని తనంగా భావించాలా అని ప్రశ్నించటం గమనార్హం. భవిష్యత్తులో విద్యార్థులకు నాణ్య మైన



విద్యను అందించి, విద్యార్థుల జీవితాల్లో వెలుగు లు నింపేలా కూటమి ప్రభుత్వం కృషి చేయాలని కోరారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తొట్టిగారిపల్లెలో

# సీజనల్ వ్యాధులపై ఆశ కార్యకర్తల సమావేశం

బద్వేల్ రూరల్ మేజర్ న్యూస్ బద్వేల్ మండలంతొట్టి గారి పల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు మంగళవారం ఇ- ఆశ యొక్క ప్రాముఖ్యత మాతృ శిశు సంరక్షణ సీజనల్ వ్యాధుల పై ఆశ వర్కర్ల సమావేశాని డాక్టర్ జె వినయ్ కుమార్ మెడికల్ ఆఫీసర్ ఆధ్వర్యం లో ఆశా సమావేశము నిర్వహించారు. ఈనెల ఆరవ తేదీన మరల ఆశా వర్కర్ల సమావేశాన్ని నిర్వహిస్తామన్నారు బద్వేల్ మండలము తొట్టిగరిపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందుఈ సమావేశమునకు ఆశా కార్యకర్తలు ఆరోగ్య సిబ్బంది కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సూపర్వైజర్స్ బద్వేల్ సబ్ యూనిట్ ఆఫీసర్ మొదలగు వారు పాల్గొనడం అయినది. డాక్టర్ జె.వినయ్ కుమార్ వారు మాట్లాడుతూ ప్రతినెల మొదటి మంగళవారం అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ముందు ఆశ మీటింగ్ జరుగును కావున ఈ సమావేశంలో ఇ- ఆశ ప్రాముఖ్యత మాతృ శిశు సంరక్షణ సీజనల్ వ్యాధుల పైన అ సంక్రమణ సంక్రమణ వ్యాధుల పైన ఆల్ జాతీయ కార్యక్రమం పైన రివ్యూ చేసి అర్హులైన దంపతులు గర్భిణీ స్త్రీలను చిన్నపిల్లలకు రిజిస్ట్రేషన్ ప్రాముఖ్యతను గురించి తెలియజేయడ మైనది, ప్రతి గర్భిణీ స్త్రీలను రీప్రొడక్ట్ అండ్ చైల్డ్ హెల్త్ రిజిస్టర్ నందు ఆన్లైన్ చేసి వారికి కావలసిన సర్వీసెస్ అందజేసి ఆన్లైన్ నందు అప్డేట్ చేయవలసిన ఆవశ్యకత ఎంతమైనదని పేర్కొన్నారు, బద్వేల్ సబ్‌యూనిట్ ఆఫీసర్ టీ.నర్సింహారెడ్డి మాట్లాడుతూ జూన్ ఒకటి నుంచి 30వ తారీఖు వరకు మలేరియా మాసోత్సము జరుపబడును ప్రతి ఆశా కార్యకర్తల ఆరోగ్య సిబ్బంది మీకు కేటాయించిన గ్రామంలో పరిసరాల పరిశుభ్రతను పరిశీలించి లార్వా నిలువ మైనటువంటి మురికిగుంటలను ఇంట్లో ఉన్న పాత టైర్లను



కొబ్బరి బోండాలను తొట్లను గమనించి ప్రతివారం ఫ్రైడే డ్రైడేగా నిర్వహించి లార్వా నిలువైన గుంటలను గుర్తించి వెక్టర్ హైజిన్ నందు నమోదు చేసి దోమలద్వారా వచ్చు మలేరియా డెంగు చికెన్ గున్యా, మెదడు వాపు వ్యాధి నివారణ చేయడానికి తోడ్పడుతారని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ బి.వెంకయ్య మాట్లాడుతూ అన్ని జాతీయ కార్యక్రమాలపైను మాతశిశు సంరక్షణ కార్యక్రమం పైన వ్యాధి నిరోధక టీకాల పైన ప్రజలకు ఏఎన్ఎంను ఆశా కార్యకర్తలు సిహెచ్ఓల ద్వారా అవగాహన కల్పించి ఆరోగ్య కార్యక్రమంలో ప్రజలను చైతన్య పరుస్తారని పేర్కొనడమైనది. డాక్టర్ జె వినయ్ కుమార్ సబ్యూట్ ఆఫీసర్ టీ నర్సింహారెడ్డి హెల్త్ డిక్టేటర్ బివెంగయ్య హెల్త్ సూపర్వైజర్ కె వెంకటమ్మ హెల్త్ అసిస్టెంట్ వి జనార్ధన్ రావు, ఏఎన్ఎం కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పాల్గొన్నారు.

# 60 సంవత్సరాలు దాటిన వృద్ధులకు ఇంటి వద్దనే రేషన్ పంపిణీ

## మాట నిలబెట్టుకునే ప్రభుత్వం కూటమి ప్రభుత్వ

## మాజీ పట్టణ అధ్యక్షులు వెంకట్రాంరెడ్డి

పులివెందుల మేజర్ న్యూస్ 60 సంవత్సరాలు దాటిన వృద్ధులకు వికలాంగులకు ఇంటి వద్దనే రేషన్ పంపిణీ చేయాలని కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని అందులో భాగంగా మంగళవారం పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో నివాసముంటున్న ఎం నారాయణరెడ్డి నడవలేని స్థితిలో ఉండడంతో ఆర్డీవో చిన్నయ్య, ఎన్ఫోర్స్మెంట్ డిప్యూటీ తాసిల్దార్ సుధీర్, టిడిపి మాజీ పట్టణ అధ్యక్షుడు బ్రాహ్మణపల్లి వెంకటరామిరెడ్డి లు విఆర్వో భక్తవత్సలం కలిసి నారాయణరెడ్డి ఇంటి వద్దకు వెళ్లి ఈపాస్ మిషన్లో వేలు వేయించి ఆయనకు రావలసిన నిత్యవసర సరుకులను ఇంటి వద్దనే అందజేశారు. ఈ సందర్భంగా వెంకటరామిరెడ్డి మాట్లా డుతూ కూటమి ప్రభుత్వం చెప్పిన మాట ప్రకారం వృద్ధులకు, వికలాం గులకు ఇంటి వద్దనే రేషన్ పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం నెరవేర్చు కుంటూ



వస్తుందన్నారు. ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడం జరుగుతుందన్నారు. ఇలా ఇచ్చిన హామీలను నెరవేర్చే ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వమన్నారు.

# పెండింగ్‌లో ఉన్న లెప్రసి అలవెన్సు తక్షణమే విడుదల చేయాలి

## రాష్ట్ర ప్రభుత్వాలు ఆశాకార్యకర్తలకు ప్రకటించిన హామీలకు జిఓలు ఇవ్వాలి


## ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు పి.సుభాషిని డిమాండ్

చెన్నూరు మేజర్ న్యూస్: పెండింగ్లో ఉన్న లెప్రసీ అలవెన్స్ లను తక్షణం విడుదల చేసి ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను జీవన రూపంలో ప్రకటించాలని ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు పి.సుభాషిని డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక చెన్నూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద డాక్టర్ చెన్నారెడ్డికి వినతి పత్రం సమర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ జిల్లాలో ఆశా కార్యకర్తలకు గత 4 సంవత్సరముల నుండి ఇవ్వవలసిన లెప్రసి అలవెన్సును ప్రభుత్వం వారు ఇచ్చిన పుటికి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు ఆశా కార్యకర్తలకు లెప్రసి అలవెన్స్ ఇవ్వకుండా ప్రభుత్వం నుండి వచ్చిన మొత్తంను ప్రభుత్వమునకు తిరిగి పంపించామని తెలియజేసి వున్నారు.ఆశా కార్యకర్తలు కష్టపడి పనిచేసినప్పటికి ఇవ్వవలసిన లెప్రసీ అలవెన్స్ ఇవ్వకపోవడం చాలా బాధాకరమని. రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో ఆశాల రిటైర్మెంట్ వయసు 62 సంలకు పెంపు, గ్రాడ్యుటీ 1,50000లు, మెటర్నటీ శెలవులు ఇస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించి 3 నెలలు గడుస్తున్నా ఇంతవరకు జిఓలు జారీ చేయలేదని తక్షణం పెండింగ్లో వున్న లెప్రసి అలవెన్సు, ప్రభుత్వం ప్రకటించిన వాటికి జిఓలు జారీ చేయాలని డిమాండ్ చేశారు. మా డిమాండ్లను పరిష్కరించాలని కోరు తున్నామన్నారు. డిమాండ్ల సాధన కోసం నిరంతర పోరాటం సాగిస్తామన్నారు. పెండింగ్లో వున్న లెప్రసి అలవెన్సు, రిటైర్మెంట్ వయసు 62



సంలకు పెంపు,గ్రాడ్యుటీ 1,50, 000, మెటర్నటీ శెలవులకు జిఓలు జారీ చేయాలి. గత ప్రభుత్వం చేసుకున్న ఒప్పంద జిఓలను వెంటనే ఇవ్వాలి. జిఓలు విడుదల చేసేవరకు ఆశాల రిటైర్మెంట్ను ఆపాలి, వేతనాలు పెంచాలి, సాధారణ శెలవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు అయ్యవారమ్మ, అనసూయ ఉమాదేవి, ముకుందా ఓబులమ్మ, చిన్నానసూయ, సుమలత, రాజేశ్వరి, షబానా వరలక్ష్మి పాల్గొన్నారు.

# అధ్వానంగా జ్యోతి క్షేత్రం రహదారి పట్టించుకోని నాయకులు అధికారులు..!





బద్వేల్ మేజర్ న్యూస్.. బద్వేల్ నియోజక వర్గం లోని కాశీనాయన మండలంలో జ్యోతి క్షేత్రం నందు వెలసియున్న ప్రసిద్ధిగాంచిన శ్రీ అవధూతకాశి నాయన ప్రముఖ పుణ్యక్షేత్రం జ్యోతి క్షేత్రం. ఈ క్షేత్రంనికి భక్తులు వెళ్లి దర్శించు కోవాలంటే రహదారి దెబ్బ తినడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు గురవుతు న్నారు. రహదారి చాలా రోజుల నుంచి మరమ్మ త్తుల గురై అన్ని నాయకులు గానీ అధికారులు కానీ నిర్లక్ష్యం వహించడంతో చినుకు పడితే హరహదారంతా బుర్ధమయము అయ్యి తీవ్ర ఇబ్బందులు గురవుతున్నామని పలువురు భక్తు లు ఆపోతున్నారు. శ్రీ అవధూత కాశినాయన ఆశ్రమం ఎంతో ప్రసిద్ధి గాంచింది. రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా స్వామి వారిని దర్శిం చు కునే భక్తులకు నిత్య అన్నదానం జరుగుతూ ఉంటుందని స్వామి వారిని దర్శించు కొనేందుకు రాష్ట్రంలోని కాకుండా కర్ణాటక మహా రాష్ట్ర తమిళనాడు ప్రాంతాలలో ఎంతో మంది భక్తులు జ్యోతి క్షేత్రం మహిమ తెలుసుకుని క్షేత్రాన్ని సందర్శిస్తుంటారు. అటువంటి నిత్యం ఎంతో మంది ప్రయాణికులు ప్రయాణించేజ్యోతి క్షేత్రంకి రహదారి అధ్వానంగా ఉండడంవల్ల భక్తులు అధికారులపై అసహనం వ్యక్తం స్వామివారిని దర్శించుకు నేవచ్చే భక్తులు ప్రయాణించే రహదారి, అధ్వా న్నంగా తయారై పోయింది. చినుకు పడితే చాలు బురదమయమై ప్రయాణం ఎంతో కష్టంగా ఉంటుంది. ఈ దారిలో ఎన్నో ప్రమాదాలు సంభవిస్తు న్నాయి. ఇలాంటి పవిత్ర క్షేత్రానికి వెళ్లే దారిని పట్టించుకున్న అధికా రులు లేరా అని పలువు విమర్శిస్తున్నారు. ఇటీవల కాలంలో జ్యోతి క్షేత్రానికి ఎంతో మంది అధికారులు, ప్రభుత్వ ప్రతినిధులు వచ్చి వెళ్లా రు. కానీ జ్యోతి క్షేత్ర దారి గురించి ఆలోచించినటువంటి పరిస్థితి కనిపించలేదు. ఈ ప్రాంతంలో వాణిజ్య పంటలు, వ్యవసాయ ఉత్ప త్తులు అనేకం ఇతర ప్రాంతాలకు వాహనాలలో తరలిస్తూ ఉంటారు. ఎన్నో ఏళ్ల క్రితం వేసిన దారి పాడైపోయి ఈ పరిసరాలలోన అనేక గ్రామాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత అయినా రోడ్డు కు మహర్దశ వస్తుందని భావించిన ప్రజలకు నిరాశ మిగిలింది. ఇప్పటికైనా ప్రభుత్వ పెద్దలు అధికారులు ఈ రోడ్డును పరిశీలించి, పునర్నిర్మాణ పనులు చేపట్టాలని కాశీనాయన మండల ప్రజలు స్వామి వారి భక్తులు పలువురు కోరుకుంటున్నారు.

# అంజుమన్ కమిటీ ఎన్నికలు చట్టబద్ధంగా జరగలేదు

## మున్సిపల్ వైస్ ఛైర్మన్ ఖాజామోహిద్దీన్



ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: ప్రొద్దుటూరు అంజుమన్ అహలే ఇస్లాం కమిటీకి సంబంధించిన ఎన్నికలు చట్టబద్ధంగా జరగలేదని మున్సిపల్ వైస్ ఛైర్మన్ సి.ఎస్. ఖాజామోహిద్దీన్ అన్నారు. సోమవారం ఆయన ఈ విషయమై విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ అంజుమన్ కమిటీ ఎన్నికకు సంబంధించి ప్రతి మసీదు నుంచి ఇద్దరు సభ్యులను ఎన్నుకుని, కమిటీ అధక్ష్య కార్యదర్శులను ఎన్నుకుంటామని తెలిపారని, ఈ క్రమంలో ముందుగానే అంజుమన్ కమిటీ కోసం సభ్యత్వ నమోదు చేసి, ఆ మసీదులో ఇద్దరిని ఎన్నుకునే క్రమంలో పోటీ ఉంటే సర్ఫుర్స్ కూర్చోబెట్టి మాట్లాడి ఎన్నిక జరువుతారన్నారు. కానీ ఇక్కడ అలాంటి ప్రొసీజర్ జరగలేదన్నారు. అంజుమన్ కమిటీ ఎన్నిక కోసం ప్రస్తుత అధ్యక్షులు ముక్తియార్ ఇంటి వద్దే నిర్ణయించా రన్నారు. ఇస్లాంపురం మసీదు విషయం పై నేను ఆందోళన చేసిన సందర్భంలో మత పెద్దలు, సర్ఫుర్స్, ఇతర సభ్యులు తనతో చర్చించి శాంతింప చేశారన్నారు. నిజాయితీగా ఇస్లాం పురం మసీదు లో ఎన్నిక జరిపితే గెలవడని ఇలా ఇక పక్షంగా ఎన్నికల జరిపారన్నారు. అంజుమన్ కమిటీ బైలా మేరకు. సర్ఫుర్స్ గా ఉన్న వ్యక్తి సభ్యుడిగా, అధ్యక్షుడిగా ఎన్నిక కావడానికి వీలు లేదన్నారు. మరి ముక్తియార్ సర్ఫురజ్ రాజీనామా చేసి వేస్తే ఎలా అధ్యక్షుడిగా ఎన్నుకుంటారన్నారు బోర్డు ఆస్తి 77 సెంట్లు ఎవరి సొమ్ము అవి విక్రయించారన్నారు. ఈ వ్యవహారంలో కేసు కోర్టులో ఉంటే క్వాష్ పిటీషన్ వేసి కొట్టి వేసుకున్నారన్నారు. మళ్ళీ ఇదే కేసు రీ ఓపెన్ చేస్తా కోర్టు తలుపులు ఆశ్రయిస్తామన్నారు. ముస్లింలు కలిసి మెలిసి ఉండాలని ముక్తియార్ చెబుతున్నా వాస్తవంగా అమలు చేయడం లేదన్నారు. చాలా మసీదుల పరిధిలో ఎంతో మంది మైనార్టీలు కౌన్సిలర్ గా ఉన్నా వారితో అంజుమన్ బలోపేతానికి కృషి చేస్తామని ఎప్పుడైనా ప్రయత్నం చేశారా అని ప్రశ్నించారు. గతంలో దర్గా ఆదాయంలో 50 లక్షలు దుర్వినియోగం చేశారని పిర్యాదు చేస్తే దానిపై కోర్టు స్టే కోసం దర్గా సొమ్ము 11 లక్షలు ఎలా ఖర్చు చేస్తారని ప్రశ్నించారు. ఇస్లాంపురం మసీదులో ఇప్పుడు ఎన్నికలకు ఎన్నికలకు సిద్ధమా అని సవాలు విసిరారు. ఎన్నిక సందర్భంలో బయట వ్యక్తులు ఎవరూ ఉండకూడ దని బైలా లో పేర్కొన్నా, ఎందుకు బయట వ్యక్తులతో ఎన్నిక జరిపా రని ప్రశ్నించారు. ఈ విషయంలో ఇక్కడ సమాధానం చెప్పక పోయినా అల్లా కు సమాధానం చెప్పాల్సి ఉంటుందన్నారు. ఈ సమా వేశంలో గైబుసా, పారుక్ తదితరులు పాల్గొన్నారు.

# అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన కూటమి ప్రభుత్వం

## నేడు వెన్నుపోటు దినం జయప్రదం చేయండి

## జమ్మలమడుగు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సుదీర్‌రెడ్డి



ఎర్రగుంట్ల మేజర్ న్యూస్: యర్రగుంట్ల పట్టణం లో బుధవారం జరిగే వెన్నుపోటు దినం విజయవంతం చేద్దాంఅని, అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన కూటమి ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమం ఎక్కడ ఉందని జమ్మలమడుగు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సుదీర్ రెడ్డి అన్నారు. మంగళవారం తన కార్యాలయం మాట్లాడారు. వైయస్సార్సీపి అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కడప జిల్లా ఎంపీ అవినాష్ రెడ్డి నేతృత్వంలో జూన్ 4వ తారీఖున నిర్వహించనున్న వెన్నుపోటు దినం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ , 133 హామీలతో "ప్రజాగళం" ఉమ్మడి మేనిఫెస్టో 2024 ఎన్నికల్లో చూపెట్టి అధికారం చేపట్టి ఏడాది కావస్తున్న ఏ ఒక్క హామీ నెరవేర్చకపోగా ప్రజలను మభ్యపెట్టి మోసం చేస్తున్న వైనాన్ని ఎండ కడుతూ జూన్ 4న యర్రగుంట్ల జరుగు వెన్నుపోటు దినం కార్యక్రమంలో ప్రతి కార్యకర్త పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# మొక్కలు నాటేందుకు యోగి వేమనలో ఏర్పాట్లు పూర్తి



కడప ప్రతినిధి – మేజర్ న్యూస్ జూన్ 5 ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని 5 వేల మొక్కలను నాటేం దుకు అటవీశాఖ అన్ని ఏర్పాట్లను పూర్తి చేసింది. యోగి వేమన యూని వర్సిటీలో మొక్కలను నాటే ప్రదేశాలను జిల్లా అటవీ అధికారి వినీత్ కుమార్ మంగళవారం పరిశీ లించారు. ఈ సందర్భంగా ఆయన అధికారు లకు పలు సూచనలు, దిశానిర్దేశాలు ఇచ్చా రు. మొక్కల పెంపకం, సంరక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, కార్యక్రమం విజయవం తంగా నిర్వహించేందుకు సంబంధిత ప్లాన్ సిద్ధం చేయాలని ఆయన ఆదేశించారు.

# జనసేన పార్టీ ఆధ్వర్యంలో సంబరాలు

## జనసేన పార్టీ నాయకులు మాదాసు మురళి



ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: నేడు కూటమి పాలన సంవత్సరం రోజులు పూర్త యిన సందర్భంగా జనసేన పార్టీ ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహిస్తున్నామని జనసేన పార్టీ నాయకులు మాదాసు మురళి పిలుపు నిచ్చా రు. సోమవారం స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజలు సంక్రాంతి దీపావళి ఏ విధంగా పండుగలు జరుపుకుంటామో ఒకేరోజు రెండు పండగలు జరుపుకునేంత ఆనందంగా సంవత్సరం పాల న సాగిందని రాక్షస పాలన అంతం అయ్యి సంవత్సరం కాలం అయిందని సందర్భంగా జనసేన పార్టీ అధ్యక్షుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రతి ఇంట సంక్రాంతి రోజు ఉదయం ఏ విధంగా ముగ్గులు వేసుకొని ఇల్లు అలంకరించుకుంటామని, అలా ప్రతి ఒక్క నిండుని ముగ్గులు వేసి అలంకరిం చుకోవాలని దీపావళి రోజున సాయంత్రం దీపాలతో అలంకరించుకున్నట్టు పెద్ద కుటుం బంలో బయట దీపాలు వెలిగించి టపాసులు కాల్చాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ మేరకు ప్రొద్దు టూరులోని జనసేన పార్టీ వీర మహిళలు జన సైనికులు సానుభూతి పరులు ఎన్డీఏ కూటమి సభ్యులు చేసిన కార్యక్రమంను సోషల్ మీడియాలో అప్లోడ్ చేయవలని ఆయన కోరారు. ఈ కార్యక్రమం లో జనసేన సైనికులు రామయ్య రాయల్, సంజీవ, హరీష్ కుమార్, కేశవ, రమణ, చంద్ర తదితరులు పాల్గొన్నారు.

# మహిళా చేయూత మార్ట్ లాభాలు ఎటు పోతున్నాయి?



ఖాజీపేట మేజర్ న్యూస్ ఖాజీపేట మండలంలో డ్వాక్రా మహిళలని భాగస్వాము లను చేస్తూ ఏర్పాటుచేసిన మహిళా చేయూత మార్ట్ ఆర్జిస్తున్న లాభాలు ఎక్కడికెళ్తున్నాయి అంటూ ఖాజీపేట మండల వైకాపా కన్వీనర్ దుగ్గిరెడ్డి మురళీమోహన్ రెడ్డి అధికారులను ప్రశ్నించారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో దుగ్గిరెడ్డి మురళీ మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఖాజీపేట మండ లంలో 2022 అక్టోబర్‌న మండలంలోని పొదుపు సంఘాల మహిళలను భాగ స్వామ్యు లను చేస్తూ వారి వద్ద నుంచి పెట్టు బడిగా దాదాపు 24 లక్షల రూపాయలను సేకరించి మహిళ చేయూత మార్ట్‌ని ప్రారం భించారు. మహిళా మార్ట్ ఏర్పాటు చేసి దాదాపు మూడు సంవత్సరాలు అయినప్పటికీ ఇప్పటివరకు మహిళా మార్ట్ స్థితిగతులని, ఆదాయ వ్యయాలను గ్రూప్ సంఘాలకు వివరించక పోవడం మార్ట్ ద్వారా వచ్చిన ఆదాయాన్ని గ్రూపు సభ్యులకు పంచక పోవడం దారుణమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గత సంవత్సరం అన్ని ఖర్చులు పోను దాదాపు 15 లక్షల పైచిలుకు ఆదా యం మార్టుకు లభించిందని అధికారులు తెలియచేశారనీ ఈ ఆదాయాన్ని గ్రూపు సభ్యు లకు పంచాల్సిందిగా వెలుగు అధికారులని కోరగా మేనెల చివరి లోపల ఆదాయాన్ని సభ్యులకు పంచుతామని తెలియ జేశారని కానీ ఇప్పటివరకు గ్రూప్ సభ్యులకు ఒక్కరికి రూపాయి కూడా ఆదా యాన్ని పంచిన దాఖలాలు లేవని మహిళలకి న్యాయం చేయాల్సిందిగా అధికారులకు కోరారు.

## జవహర్ నవోదయ విద్యాలయాల్లో ఆరో తరగతిలో ప్రవేశాలకు నోటిఫికేషన్

కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ : జవహర్ నవోదయ విద్యాలయాల్లో ఆరో తరగతిలో ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదలైంది. ఇందులో భాగంగా 2026-27 విద్యా సంవత్సరానికి ప్రవేశాలు కల్పిస్తారు. మొత్తం 2 విడతల్లో సెలెక్షన్ పరీక్షను పూర్తి చేయనున్నట్లు అధికారులు ప్రకటించారు.

**అప్లికేషన్ ప్రాసెస్**

ముందుగా జవహర్ నవోదయ అధికారిక వెబ్ సైట్ https://cbseitms.rcil.gov.in/nvs/లోకి వెళ్లి.హెూమ్ పేజీ కనిపించే జె ఎన్ వి ఎస్ టి ఆరో తరగతి రిజిస్ట్రేషన్ (2026-27) లింక్ పై క్లిక్ చేయాలి.ముందుగా ప్రాథమిక సమాచారాన్ని నమోదు చేయాలి.ఆపై పూర్తివివరాలను ఎంట్రీ రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకోవాలి.రిజిస్ట్రేషన్ వివరాలతో అకౌంట్ లోకి లాగిన్ అవ్వాలి. ఇక్కడ దరఖాస్తు ఫారమ్ ను పూర్తి చేయాలి.చివరగా సబ్మిట్ పై క్లిక్ చేస్తే అప్లికేషన్ ప్రాసెస్ పూర్తవుతుంది.తదుపరి అవసరాల కోసం రిజిస్ట్రేషన్ కాపీని జాగ్రత్తగా ఉంచుకోవాలి

**పరీక్ష ఎప్పుడంటే**

ఏపీ,తెలంగాణ సహా పలు రాష్ట్రాల్లో డిసెంబర్ 13, 2025వ తేదీన ఎగ్జామ్ జరుగుతుంది. ఉదయం 11.30 గంటల నుంచి మధ్యాహ్నం 01.30 గంటల వరకు నిర్వహిస్తారు. ఇక జమ్మూ కశ్మీర్ సహా పలు పర్వత ప్రాంత రాష్ట్రాల్లో 2026 ఏడాదిలో ఏప్రిల్ 11వ తేదీన జరుగుతుంది.

## సుపరిపాలన ఏడాది పోస్టర్ ను ఆవిష్కరించిన జనసేన నేత డా. దాసరి రవిశంకర్

**వేంపల్లి, మేజర్‌న్యూస్:** ఉమ్మడి కడప జిల్లా, పులివెందుల నియోజకవర్గం, వేంపల్లి పట్టణం జనసేన పార్టీ కార్యాలయములో కూటమి పాలన మొదలై ఏడాది అయిన సందర్భంగా జనసేన పార్టీ అధ్యక్షులు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఈ నెల 4వ తేదిన "సుపరిపాలన మొదలై ఏడాది" అనే కార్యక్రమం చేపట్టాలని జనసేన శ్రేణులను ఆదేశించారు ఈ సందర్భంగా కార్యక్రమానికి సంబంధించిన పులివెందుల నియోజకవర్గ పోస్టర్‌ను ఆ నియోజకవర్గ సీనియర్ నేత డా దాసరి రవిశంకర్ మంగళవారం ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు రాష్ట్రానికి దక్కిన మహర్దశకు ప్రతీక గా జనసేనాని ఆదేశాల మేర కు తన ఆద్వర్యంలో ఈ నెల 4 వ తేదీన ఉదయం రంగవల్లులతో మన ముంగిళ్లను అలంకరించి, సాయంత్రం దీపాలను వెలిగించి సంక్రాంతి - దీపావళి కలబోసిన వేడుక చేసుకుందామని ఆయన అన్నారు.ఆరాచక పాలన అంతమై ఏడాది పూర్తయిందని, గత పాలన వల్ల గాడి తప్పిన రాష్ట్రానికి విముక్తి లభించిందని చెప్పారు.రాజధాని లేని సమస్య ఒక కొలిక్కి వచ్చిం దని తెలిపారు. రాష్ట్రానికి రెండు కళ్ళ లాంటి అమరావతి, పోలవరం అభివృద్ధికి చర్యలు సుగమమ య్యానని చెప్పారు ఈ కార్యక్ర మంలో లక్ష్మణ రెడ్డి, రమణయ్య, చెన్న క్రిష్ణా రెడ్డి నారాయణ, గంగ రాజు, రామాంజనేయులు, లక్ష్మ య్య తదితరులు పాల్గొన్నారు.

## మలేరియా పట్ల జాగ్రత్తగా ఉండాలి




**వేంపల్లె, మేజర్‌న్యూస్:** దోమ కాటు వలన మలేరియా వ్యాధి అనేది వస్తుందని కాబట్టి ప్రతి ఒక్కరూ దోమ కాటుకు గురికాకుండా ఉండేందుకు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రభుత్వ వైద్యులు పృధ్వి కుమార్ రెడ్డి తెలిపారు. మంగళవారం మలేరియా వారోత్సవాల సందర్భంగా మండలంలోని తలపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద వైద్య సిబ్బంది ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మలేరియా ప్లాస్మోడియం అనే పరాన్నజీవి ద్వారా ఇన్ఫెక్ట్ అయిన ఆడదోమ కుట్టడం ద్వారా వస్తుంది అన్నారు. ఈ దోమ మంచినీటిలోనూ, నిల్వ ఉండే నీటిలోనూ పెరిగి మలేరియా వ్యాధిని వ్యాప్తి చేస్తుంది అన్నారు. మలేరియా నివారణ చేపట్టాలంటే తొట్లో కులాల వద్ద నీరు నిలువ లేకుండా చేసుకోవాలన్నారు. శరీరాన్ని పూర్తిగా కప్పి వుంచే దుస్తులు భరించాలని కోరారు. ప్రతి శుక్రవారం డ్రైడేను ఏర్పాటు చేసుకోవాలన్నారు. దోమ తెరలు తప్పని సరిగా వాడాలని చెప్పారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు ఇంటిలో పనికిరాని చెత్తను ఉంచరాదని చెప్పారు. ఈ కార్యక్రమములో వైద్యులు నిహారిక, శాంతి , సి హెచ్ ఓ వెంకట రత్నం, హెల్త్ ఏడ్యుకేటర్ షఫీ ఉన్నీస, ఎంపిహెచ్ ఈఓ ఫకృద్దిన్, సూపర్ వైజర్ వెంకటలక్ష్మీ, అరుణదేవి, అంకయ్య, ఆరోగ్య కార్యకర్తలు, ఆశాలు పాల్గొన్నారు.

# 6 నుండి ప్రారంభం కానున్న కామసముద్రం అంకాలమ్మ తిరుణాల

### తిరుణాలకు భారీగా ఏర్పాట్లు చేసిన ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు

**అట్లూరు, మేజర్‌న్యూస్:** అట్లూరు మండలం కామ సముద్రం గ్రామంలో వెలసిన అంకాలమ్మ తల్లి తిరుణాల మహెూత్సవాన్ని ఈనెల ఆరవ తేదీ నుండి మూడు రోజులపాటు అత్యంత వైభవంగా నిర్వహించేందుకు భారీగా ఏర్పాట్లను ఆలయ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నారు చుట్టుపక్కల గ్రామాలతో పాటు ఇతర దేశాలలో ఉన్నటువంటి బంధువులు దూర ప్రాంతాల్లో ఉన్నటువంటి గ్రామస్తులు అంకాలమ్మ తిరునాళ్లకు ఇంటి దగ్గరికి విచ్చేసి తిరుణాలను ఎంతో సంతోషంగా జరుపుకోవడం ఆనవాయితీగా పిల్లలు పెద్దలు బంధువులు దగ్గరికి చేరి ఎంతో సంతోషంతో నిష్టతో మూడు రోజులు పాటు తిరుణాలలో అంకాలమ్మ తల్లికి భక్తిశ్రద్ధలతో పూజలు చేస్తారు గత వారం రోజుల నుండి అంకాలమ్మ తిరుణాలకు గ్రామ పెద్దలు దగ్గరుండి భారీగా ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు సుదీర్ఘ ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులకు అసౌకర్యానికి గురికాకుండా ఉండేందుకు ఆలయ పరిసరాలలో ఏర్పాట్లను చేస్తున్నారు ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు మాట్లాడుతూ ఆరవ తేదీ మధ్యాహ్నం రాత్రి రెండు పూటలా రాజావోలు వెంకటసుబ్బారెడ్డి, అరవ శివచంద్రారెడ్డి, బత్తల పాలకొండయ్య లు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు అనంతరం 9 గంటలకు బద్వేల్ లోని శివ సాయి ఈవెంట్స్ ద్వారా ఆర్కెస్ట్రా కార్యక్రమం ఉంటుందని తెలిపారు అనంతరం 10 గంటలకు బియ్యపు కొలతలు అంకాలమ్మ తల్లి పూజా కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు ఏడవ తేదీ రాత్రి బత్తల లక్ష్మీదేవి జ్ఞాపకార్థం బత్తల మల్లికార్జున బత్తల సాంబశివయ్య బత్తల బండెయ్య చేతుల మీదగా అన్నదాన కార్యక్రమం జరుగుతుందని అనంతరం ఎనిమిదవ తేదీ ఆదివారం మధ్యాహ్నం రెండు గంటలకు సీనియర్ విభాగం బండలాగుడు పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు అందులో భాగంగా మొదటి బహుమతి 100116/- కామసముద్రం గ్రామానికి చెందిన రైల్వే కాంట్రాక్టర్ రాజావోలు వెంకటసుబ్బారెడ్డి, రెండవ బహుమతి 80116/- కామసముద్రం గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ కొండు కోటిరెడ్డి మూడవ బహుమతి 60116/- కలవాండ్లపల్లె గ్రామానికి చెందిన ఇరగంరెడ్డి భాస్కర్ రెడ్డి నాల్గవ బహుమతి 40116/- కీర్తిశేషులు మాచునూరు రామకృష్ణారెడ్డి జ్ఞాపకార్థం గా ఐదవ బహుమతి 20116/- చిన్న కామసముద్రం గ్రామానికి చెందిన రాజావోలు చిన్న సుబ్బారెడ్డి ఆరవ బహుమతి 10116/- జి కొత్తపల్లి గ్రామం కాలాస్త్రి రిశాంత్ రెడ్డి తదితరులు చేతుల మీదుగా బహుమతులను బండలాగుడు పోటీలలో గెలుపొందిన ఎడ్ల యజమానులకు అందజేయడం జరుగుతుందని ఆలయ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు తెలిపారు అలాగే బండలాగుడు



పోటీలలో పాల్గొన్న ఎద్దులకు 5000/- కన్సోలేషన్ బహుమతులను ఆలయ కమిటీ ద్వారా అందజేయడం జరుగుతుందని తెలిపారు అనంతరం కోలాటం నిర్వహిస్తామని కోలాటం మాస్టర్ వెంకీ వారి బృందం చే నిర్వహించడం జరుగుతుందని ఈ కోలాటానికి స్పాన్సర్స్ కీర్తిశేషులు మాచునూరు చెంచు రెడ్డి గారి మనవడు టీచర్ పట్టెం వెంకటసుబ్బారెడ్డి, నల్లిపోగు చంద్రాయుడు లు ద్వారా కోలాటం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు అనంతరం సుడిబండ కార్యక్రమం ఉంటుందని ఆలయ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు తెలియజేస్తూ భక్తులందరూ భారీ ఎత్తున అంకాలమ్మ తల్లి తిరుణాలకు విచ్చేసి తీర్థ ప్రసాదాలను స్వీకరించి అంకాలమ్మ తల్లి కృపకు పాత్రులు కాగలరని కోరుతున్నారు

## వేంపల్లె ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు ఎఫ్ఎసి ప్రిన్సిపాల్‌గా ఎస్.నాగేంద్ర నియామకం

**వేంపల్లి, మేజర్‌న్యూస్:** స్థానిక పట్టణ వైఎస్ఆర్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గత నెల 31-5-2025 వ తేదీన ప్రిన్సిపాల్ గా ఉన్నటువంటి డాక్టర్ చెరసాల యోగాంజనేయులు పదవి విరమణ విషయం విధితమే. తదనంతరం హయ్యర్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ డాక్టర్ నారాయణ భరత్ గుప్తా వారి ఉత్తర్వులు మేరకు వేంపల్లె వైయస్సార్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు వైస్ ప్రిన్సిపాల్ గా ఉన్నటు వంటి ఎస్.నాగేంద్ర కు పూర్తి అధనపు బాధ్యతలతో ప్రిన్సిపాల్ గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ చెరసాల యోగాంజనేయులు, ఫిజికల్ డైరెక్టర్ తేజేంద్ర లు కళాశాల ఎఫ్ఎసి ప్రిన్సిపాల్ గా చార్జ్ తీసుకున్న ఎస్. నాగేంద్ర ను సత్కరించి కళాశాల ను మరింత అభివృద్ధి పరచాలని కోరారు.




# దేవాలయ భూములపై అర్థం లేని ఆరోపణలు

**వేంపల్లె, మేజర్‌న్యూస్:** దేవాలయ భూముల విషయంలో వైసీపీ నాయకుడు మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అర్థం పర్థం లేని ఆరోపణలు ప్రభుత్వంపై చేయడం శోచనీయమని బ్రాహ్మణ చైతన్య వేదిక నాయకులు సూగురు రఘునాథ రావు, పివి ఎస్ వి. ప్రసాదరావులు మంగళవారం ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. దేవాలయం భూములు కౌలుకు ఇవ్వక దేవస్థానం అధికారులు సాగు చేస్తారా అని వారు మాజీ ఎమ్మెల్యేను ప్రశ్నించారు. వైసీపీ ప్రభుత్వ పాలనలో కూడ ఇదే విధంగా చేయలేదా అన్నారు. కౌలు లేదా లీజ్ కు చేసుకొనే వ్యక్తులు సక్రమంగా దేవాదాయ శాఖకు డబ్బులు చెల్లించేటప్పుడు కొనసాగించడంలో తప్పు లేదన్నారు. గతంలో దేవాలయం భూములు కబ్జా చేస్తే మాట్లాడని వ్యక్తులు నేడు మాట్లాడం హాస్యాస్పదమని అన్నారు. దేవాలయం భూములు విషయంలో కూటమి ప్రభుత్వం ఏదో చేస్తున్నదని ప్రకటనలు చేయడం మంచిది కాదన్నారు. గత ప్రభుత్వంలో దూపా, దీప నైవేద్యం కింద ప్రకటన తప్ప ఆచరణ లేదని నేడు కూటమి ప్రభుత్వం అమలు చేసిందని అన్నారు. బ్రాహ్మణ జాతికి, హిందూ సమాజానికి నష్టం జరగడం లేదని ప్రస్తుత ప్రభుత్వంలో అభివృద్ధి జరుగుతున్నదని అనవసర విమర్శలు చేయడం మానుకోవాలని విజ్ఞప్తి చేశారు. గతంలో బ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్ గా ఉండి అన్ని పథకాలు నిర్వీర్యం చేయలేదా అని ప్రశ్నించారు. గరుడ పథకం కింద వందల మంది బ్రాహ్మణలు దరఖాస్తు చేసుకొని ఉన్న ఒక్కటి కూడా పరిష్కారం చేయలేదని అటువంటి మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు బ్రాహ్మణల లబ్ది గురించి మాట్లాడం హాస్యస్పదమని అన్నారు. అధికారంలో ఉన్నప్పుడు బ్రాహ్మణులు ఎందుకు గుర్తుకు రాలేదని చెప్పారు. ఇప్పటికైనా ఆరోపణలు చేయడం మానుకోవాలని కోరారు.

